సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

ఆదివారం 7-1-2018

పరీక్షల వేళ... ప్రచారం గోల - 7లో ▶

కాల్ నాగులు - 3లో ▶

యువతోత్సాహం.



- 16లో

వారందరిలోనూ ఒకటే ఆశ.. ఎలాగైనా విజయం సాధించాలనే ధ్యాస.. జీవితంలో గెలుపొందాలంటే కసితీరా పరుగుపెట్టాల్సిందే.. కఠిన పరీక్షలో నెగ్గాల్సిందే. కడప మున్సిపల్ మైదానంలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్‌ర్యాలీ ఉత్సాహంగా సాగుతోంది.



- 6లో

లాఠీని పట్టాల్సిన చేయి సైకిల్ హ్యాండిల్‌పై పడింది.. అంతే జోరుగా హుషారుగా ఎంచక్కా రయ్‌మంటూ దూసుకెళ్లారు.. మనిషికి శారీరక ధారుడ్యంతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనంటూ ఏపీఎస్పీ పోలీసులు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.



- 16లో

గజ్జె ఘల్లుమంది... ప్రేక్షకలోకం మురిసిపోయింది.. యువతుల చేతుల నుంచి జాలువారిన ముగ్గు సంక్రాంతిని ముందే తెచ్చింది. 'యూత్ ఫెస్టివ్'లో భాగంగా వైవీయూలో యువత కేరింతకొట్టింది.

మన కోడి కాలుదువ్వుతోంది!

- ✔ ఇప్పటినుంచే సంక్రాంతికి సన్నాహాలు
- ✔ సరిహద్దు దాటి కోడిపందేలు, పేకాట
- ✔ రూ.లక్షల్లో చేతులు మారుతున్న వైనం
- ✔ అడపాదడపానే పోలీసుల దాడులు

- 2లో ▶

- ☞ సంబేపల్లి మండలం దుద్యాలలో కోడిపందెం ఆడుతున్న ఎనిమిది మందిని గత సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. మూడు పుంజులు, రూ. 2,300 నగదును స్వాధీనం చేసుకున్నారు.
- ☞ చిట్వేలి మండలం నాగవరం, ఉప్పరపల్లెలో గత సోమవారం కోడిపందెం ఆడుతున్న పదిమందిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్దనుంచి 4 కోళ్లు, రూ.9వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.
- ☞ ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. దొరికేది కొందరే.. ఇటీవల కాలంలో జిల్లాలో కోడిపందేలు పెరిగిపోయాయి. ఐదారు నియోజకవర్గాల్లో పందెం రాయుళ్లు రెచ్చిపోతున్నారు. గోదావరి జిల్లాల్లో మాదిరిగా రూ.లక్షల్లో పందేలు జరగకపోయినా..స్థానిక స్థాయిలో రూ.వేలల్లో నడుస్తున్నాయి. కానీ పోలీసుల దృష్టికి వస్తున్నది కొన్ని మాత్రమే.

పందేనికి సై!



సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ మన కోళ్లు పందేనికి సై అంటున్నాయి. కోడిపందేలు చట్టవిరుద్ధమని రాష్ట్రంలో పందేలను నిషేధించామని సాక్షాత్తు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వాటిని ఏమాత్రం ఖాతర్ చేయకుండా పందెంరాయుళ్లు యథావిధిగా తమ పందేలు కొనసాగిస్తున్నారు. పౌరుషానికి ప్రతీకగా నిలిచే కోడిపందేల నిర్వహణ కోసం ఇప్పటికే జిల్లాలోని ఆయా గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. పోలీసులకు దొరకకుండా సరిహద్దు ప్రాంతాల్లో స్థావరాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

రిమ్స్‌లో మౌలిక వసతుల ఏర్పాటుకు రూ.11.86 కోట్లు

కడప అర్బన్ : కడప నగర శివార్లలోని రిమ్స్ హాస్పిటల్‌లో మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్రప్రభుత్వం రూ.11.86 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ టి.గిరిధర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రిమ్స్‌ల తోపాటు హాస్పిటళ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.67 కోట్లు విడుదల చేసిందని, అందులో రిమ్స్‌కు రూ.11.86 కోట్లు నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఆఫ్ హెల్త్ (ఎన్ఏబీహెచ్) వారు సెప్టెంబరులో మొదటి విడతగా రిమ్స్‌ను పరిశీలించారని, వారి సూచన మేరకు నవంబరులో అమరావతిలో ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య ఆధ్వర్యంలో సమీక్ష జరిగిందన్నారు. ఎన్ఏబీహెచ్ బృందం గత రెండు రోజులుగా రిమ్స్‌లో పర్యటించి వసతులను పరిశీలించారన్నారు. ఈ మేరకు ఎన్ఏబీహెచ్ నిబంధనలు వర్తించేలా రూ.11.86 కోట్ల నిధులను మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు, వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు, ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, డీఎంఈ డాక్టర్ సుబ్బారావుకు తమ హాస్పిటల్, వైద్యులు, సిబ్బంది తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

పందేనికి సై!

తొండూరు :

మన కోడి కాలు దువ్వుతోంది. ఈ ఏడాది కూడా భారీగా పందేల నిర్వహణకు నిర్వాహకులు తమదైన శైలిలో వ్యూహరచన చేస్తున్నారు. బయట ప్రాంతాల్లో కోడి పందేలకు అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. ఈక్రమంలో పోలీసులు ఎన్ని అంక్షలు పెట్టినా పందెంరాయుళ్లు కోడి పందేలను నిర్వహిస్తూనే ఉంటారు. జిల్లాల్లో వేలల్లో కోడి పందేలు జోరుగా సాగించేందుకు సంక్రాంతికి ఏర్పాట్లు నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాలోని మూడు ప్రాంతాల్లో పల్లెల్లో సాయంత్రం పూట కోడిపందేలు సాగుతున్నట్లు తెలుస్తోంది. తొండూరు మండలంలోని మల్లేల-ముద్దనూరు ప్రధాన రహదారిలో మల్లేల ఘాట్‌కు సమీపంలో వేల్పుచర్ల పైభాగాన ఒక మామిడి వనం ఉంది. అక్కడ కూడా తరచూ కోడి పందేలు జరుగుతున్నాయి. అలాగే జమ్మలమడుగు-ఆర్టీపీపీ మధ్య రహదారిలోని కొండ ప్రాంతం సమీపంలో రహస్య ప్రాంతంలో కోడిపందేలు జోరుగా సాగుతున్నట్లు సమాచారం.

అనుమతి లేదు

కోడిపందేలు, పేకాటలకు అనుమతులు లేవు. చట్టవిరుద్ధంగా కోడిపందేలు నిర్వహించినా, పేకాట ఆడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. 2015లో మల్లేల ఘాట్ సమీపంలోని కొండలలో, మల్లేల, ముద్దనూరుకు చెందిన వ్యక్తులు కోడిపందేలు ఆడుతుండగా వారిని పట్టుకుని కేసులు నమోదు చేశాం. ఇప్పటికి వాటిపై ప్రత్యేక దృష్టిసారించాం. కోడి పందేలు, జూదాలు ఆడుతున్నట్లు సమాచారం వస్తే వెంటనే దాడులు చేసి వారిని కఠినంగా శిక్షిస్తాం.

– ఎస్.శ్రీనివాసులు(ఎస్ఐ), తొండూరు

జిల్లాలో పేరుమోసిన ప్రాంతాలు

జిల్లాలో జమ్మలమడుగు, బద్వేల్, పోరుమామిళ్ల, రైల్వేకోడూరు, రాజంపేట, మైదుకూరు, కమలాపురం, ముద్దనూరు ప్రాంతాలతోపాటు జిల్లాకు సరిహద్దు ప్రాంతాలైనా అనంతపురం జిల్లా కదిరి, ముదిగుబ్బ, తాడిపత్రి, నెల్లూరు జిల్లాలోని సీతారామపురం, కృష్ణాపురం, తదితర ప్రాంతాల్లో భారీగా కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. పందెం జరిగే ప్రాంతాలకు ఇతర జిల్లాలకు చెందిన పందెంరాయుళ్లు సైతం వచ్చి రూ.లక్షల్లో పందేలు నిర్వహిస్తుంటారు. వీరికి ఆయా ప్రాంతాల్లోని రాజకీయ నాయకులు నుంచి పూర్తి సహాయ సహకారాలు అందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్రంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల స్థాయిలో రూ.లక్షలలో పందెలు జరగకపోయినా.. జిల్లాలో కోడి పందేలు రూ.వేలకు వేలు చేతులు మారుతున్నాయని తెలిసింది.

పోలీసుల వైఫల్యం

జిల్లాలో ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో భారీఎత్తున కోడి పందేలు నిర్వహిస్తున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో పోలీసులు వైఫల్యం చెందారనే చెప్పవచ్చు. సీజన్‌లో ఆడపాదడపా దాడులు చేస్తూ చిన్నాచితక పందెంరాయుళ్లపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకొంటున్నారే తప్ప.. బడా పందెంరాయుళ్లపై దృష్టి సారించడం లేదు. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు శాఖలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందితోపాటు ప్రజాప్రతినిధులు సైతం కోడి పందేల నిర్వహణలో పాలు పంచుకుంటున్నట్లు సమాచారం.

పందేలలో రకాలు

కోడి పందేలలో చూపుడు పందెం, ఎత్తుడు, దింపుడు పందేలు, ముసుగు పందెం తదితర పందేలు నిర్వహిస్తుంటారు. అయితే వీటిలో ఎక్కువశాతం చూపుడు పందెం నిర్వహిస్తుంటారు. ముసుగు పందెం అరుదుగా జరిగినప్పటికి పందెం విలువ రూ.లక్షలలో ఉంటుంది. ఈ రకం పందేలలో ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారం రెండు వర్గాలకు చెందిన వారు తమ కోళ్లను బరిలో దించేవరకు ముసుగులో ఉంచుతారు. తర్వాత పందేనికి సిద్ధం చేస్తారు.

కోడి పుంజులలో రకాలు

పందేంలో పోరాట పటిమను బట్టి రకరకాల పుంజులు ఉన్నట్లు పందెంరాయుళ్ల చెబుతుంటారు. వాటిలో ముఖ్యంగా డేగ, కాకి నెమలి, నెమలి పుంజు, కోడి డేగ, ఎరుపు డేగ, ఎర్ర ఈకల నెమలి, తెల్ల ఈకల నెమలి, కాకి డేగ వంటి రకాలు ఉన్నప్పటికి శీలం తెల్ల ఈకల జాతికి చెందిన కోడి ధర రూ.50వేలకుపైనే పలుకుతుందంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరంలేదు. ఈ జాతి కోడి ముందు ఏ జాతి కోడి అయినా తలదించాల్సిందేనని పందెంరాయుళ్ల చెబుతుంటారు.

కత్తులకు భలే డిమాండ్

కోడిపుంజులు ఎలాంటి జాతివైనా సరే వాటికి వాడే కత్తులకు భలే డిమాండ్ ఉంటుంది. ఇవి చాలా పదునైనవిగా ఉంటాయి. వీటిని చెన్నై నుంచి తెప్పిస్తారు. కోడిపందేలు నిర్వహించే సమయంలో పందెంరాయుళ్ల వీటిని రూ.500లనుంచి రూ.1,000లు చెల్లించి అద్దెకు తీసుకుంటారు. అలాగే ఈ సీజన్‌లో కోళ్లకు కత్తులు కట్టేవారికి కూడా మంచి డిమాండ్ ఉంటుంది. ఫలాన వ్యక్తి కోడికి కత్తి కడితే తప్పకుండా గెలుస్తుందనే భావన ఉండటంతో కత్తులు కట్టే వారికి రూ.1,000లైనా చెల్లించి కత్తులు కట్టిస్తారు.

రాణాలో 'కొక్కొరోకో'

పందెం రాయుళ్లపై కేసు





రిమ్స్ పోలీసుస్టేషన్ ఆవరణంలోని కోళ్లు

కడప అర్బన్ : నగర శివార్లలోని రిమ్స్ పోలీసుస్టేషన్ ఆవరణంలో శనివారం వివిధ రకాల జాతులకు చెందిన కోళ్లు దర్శనమిచ్చాయి. అవన్నీ పందెంకోళ్లని పోలీసులు తీసుకొచ్చారు. పోలీసులు తమ పోలీసుస్టేషన్ పరిధిలోని రామాంజనేయపురం, తిలక్‌నగర్, సరోజినినగర్ ప్రాంతాల్లో ఇళ్లల్లో పెంచుకుంటున్న పందెంకోళ్లతోపాటు మామూలు కోళ్లను కూడా బలవంతంగా తీసుకొచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు 8 కోళ్లు రిమ్స్ పోలీసుస్టేషన్ ఆవరణంలో గత మూడు రోజులుగా ఉండగా వాటికి సంబంధించిన వారు వచ్చి ఆహారం పెట్టడం, సాయంత్రం దాక ఉండడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ కోళ్ల ద్వారా పందెం ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విజయ్ ఇంకా ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కుళ్లాయప్ప తెలిపారు. తాము పందెంకోళ్లుగా అనుమానించిన వారిని, ఆడుతున్న వారినే తీసుకొచ్చామన్నారు.

కల్లుగీత కార్మికులకు వ్యక్తిగత రుణాలు

రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ చైర్మన్ జయప్రకాశ్ నారాయణ వెల్లడి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కల్లుగీత కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకున్నప్పటికి వ్యక్తిగతంగానే సబ్సిడీ రుణాలు మంజూరుచేసేలా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ చైర్మన్ టి, జయ ప్రకాశ్ నారాయణ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017–18కి ప్రభుత్వం కల్లుగీత కార్మికుల కోసం ఫెడరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. సబ్సిడీ రుణాల కోసం జిల్లాలో ఆన్‌లైన్‌లో 133మంది దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. కల్లు గీత కార్మికులు 150యూనిట్లను మంజూరు చేశామన్నారు. ఈ రుణాల ద్వారా కల్లు గీత కార్మికులు ఆర్థిక ప్రగతిని సాధించాలని కోరారు. వెంకటయ్య, నూర్‌బాయ్ పాల్గొనారు.



కల్లుగీత కార్మికులతో, అధికారులతో సమావేశమైన రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ చైర్మన్ టి, జయప్రకాశ్‌నారాయణ

ఖాజీపేటలో..

కాల్ నాగులు



- రూ.1 వడ్డీకే రుణాలంటూ టోకరా
- ఇలా రూ.20 లక్షలకు పైగానే వసూలు
- జిల్లాలో పలు ప్రాంతాల్లో బాధితులు
- పోలీసులకు ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

ఖాజీపేట : ‘ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు కేటుగాళ్లు.. తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తాం’ అంటూ ప్రజల నుంచి డబ్బు వసూలు చేసి పరారైన సంఘటన ఖాజీపేటలో చోటు చేసుకుంది. బాధితుల్లో కొందరు ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అసలు బాగోతం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. ‘మాది పెద్ద ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.. హైదరాబాద్, విజయవాడ, ఒంగోలులో బ్రాంచ్‌లు ఉన్నాయి.. అందులో మేం ఉద్యోగులం.. ఇలా అన్ని గ్రామాల్లో తిరుగుతూ.. అందరికీ రుణాలు ఇస్తుంటాం.. మా కంపెనీ కేవలం రూ.1 వడ్డీకే రుణాలు ఇస్తుంది.. దీనివల్ల మీ జీవితాలు బాగుపడతాయి.. వ్యవసాయానికి ఇళ్ల నిర్మాణానికి, వ్యాపారానికి’ .. అంటూ మూడు వారాలుగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు నుంచి ఆరుగురు ఖాజీపేట మండలంలోని పాటిమీదపల్లె కొత్తపేట, బాలానగర్, అప్పనపల్లె, పుల్లూరు దళితవాడలు, బుడ్డాయపల్లె చెమ్ముళ్ళపల్లె ఇలా అనేక పల్లెల్లో తిరుగుతూ వచ్చారు. అలా వచ్చిన వారంతా ఇళ్ల వద్ద ఉన్న మహిళలతో మాట్లాడి గ్రూపులుగా ఏర్పాటు చేశారు. అలా గ్రూపులుగా అయిన వారు అందరూ ఒక్కొక్కరు రూ.2,600 లేక 3 వేలు చెల్లించాలి. అలా చెల్లిస్తే రూ.1కే 40 వేల రుణం మీకు వస్తుందని గ్రూపు సభ్యులను నమ్మించడం మొదలు పెట్టారు. సభ్యులకు నమ్మకం కల్గేందుకు మొదట ఒక్కొక్కరికి మిక్సీ లేక కుక్కర్ ఇచ్చారు. దీంతో గ్రామాల్లో చాలా మంది నమ్మి వారికి రూ 2,600 నుంచి 3 వేలు చెల్లిస్తూ వచ్చారు. మరికొందరైతే వారి ఇంటి ముందు వెనుక ఉన్న వారిని గ్రూపులుగా తయారు చేసి.. వారి వద్ద డబ్బులు తీసుకుని వారికి ఇచ్చారు. ఇలా మండలంలో పాటిమీదపల్లెలో 100 మంది, బాలానగర్‌లో 20, చెమ్ముళ్ళపల్లెలో 20, అప్పనపల్లెలో 50, నాగసానిపల్లెలో 30, బుడ్డాయపల్లెలో 100, పుల్లూరు ఎస్సీ కాలనీల్లో 150 మందికి పైగానే బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది.

మోసపోయాం

‘తక్కువ వడ్డీకి రుణాలు అనే సరికి మా జీవితాల్లో వెలుగు వస్తుందని భావించాం. కూలీ నాలీ చేసి డబ్బు తీసుకువచ్చి వారికి చెల్లించాం. మాకందరికీ ఈ నెల 5వ తేదీన డబ్బు ఇస్తామని చెప్పారు. డబ్బు కోసం మేం ఫోన్ చేస్తే.. రెండు రోజులుగా స్విచ్ ఆఫ్ వస్తోంది. దీంతో మేం మోసపోయాం అని తెలుసుకున్నాం’ అని బాధితులు వాపోతున్నారు.

పేర్లు కూడా అబద్ధాలే

వచ్చిన వారిలో కొందరు ఒక్కొక్క చోట ఒక్కొక్క పేరు చెప్పుకుంటూ తిరిగినట్లు తెలుస్తోంది. బాలానగర్‌లో రాజుకుమార్ అంటూ చెప్పారు.. అలాగే పాటిమీదపల్లెలో రాజేష్‌కుమార్‌గా.. ఇలా అనేక చోట్ల పేర్లు మార్చి చెబుతున్నట్లు బాధితులు తెలిపారు. అంతేగాక ఎక్కువగా తమకు 7306727661 సెల్ నంబర్ నుంచి ఫోన్ చేసే వారని వారు పేర్కొన్నారు. అలాగే ఏపీ 16 బీవీ 9778 బైక్‌పై వచ్చే వారని వివరించారు.

పోలీసులకు ఫిర్యాదు

పాటిమీదపల్లె బాలానగర్‌కు చెందిన సుమారు 40 మంది బాధితులు ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎస్ఐ హాజీవల్లికి ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే స్పందించిన పోలీసులు వారి వద్ద నుంచి ఫోన్ నంబర్, బైక్ నంబరును తీసుకుని విచారణ చేపట్టారు. బాధితులందరూ వివరాలు పోలీసులకు ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. దీంతో బాధితులందరూ పోలీసులకు ఫిర్యాదులు అందించారు.

జిల్లాలో చాలా చోట్ల బాధితులు

ఇలాంటి టోకరాగాళ్లు జిల్లాలో చాలా చోట్ల ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులు ఒక గ్రామంలోని వారికి మరొకరు ఫోన్‌లో తమ గోడును తెలుపుతుండగా.. మా గ్రామంలో కూడా డబ్బు తీసుకుని పోయారని బాధితులు చెబుతున్నారు. ఇలా చెన్నూరు, దౌలతాపురం, మైదుకూపులోని జీవి సత్రం, వనిపెంట, ప్రొద్దుటూరులోని రాజుపాళెంలోనే కాక చాలా చోట్ల బాధితులు ఉన్నట్లు సమాచారం. వీరంతా ప్రధానంగా ఎస్సీ, ఎస్టీల కాలనీలను ఎంచుకుని.. వారి వద్ద నుంచి డబ్బు వసూళ్లకు పాల్పడినట్లు తెలుస్తోంది.

నమ్మించి మోసగించారు



తక్కువ వడ్డీకి రుణం అంటే.. మా జీవితం బాగు పడుతుందని కూలీనాలీ చేసిన డబ్బును మూడు కంతులుగా రూ.2,600 చెల్లించాను. రైస్ కుక్కర్ ఇచ్చారు. త్వరలోనే రుణం ఇస్తాను అంటూ చెప్పి మోసగించారు.

- చెప్పలి సుబ్బమ్మ, పాటిమీదపల్లె, ఖాజీపేట మండలం

మోసగాళ్లని గుర్తించలేకపోయాం



వ్యాపారానికి, వ్యవసాయానికి తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాం అని చెప్పాడు. భూములు ఉంటే ఇస్తాం అని నమ్మించారు. దీంతో మూడు వారాలుగా రూ.2,600 చెల్లించాను. 5వ తేదీ రుణం ఇస్తామని చెప్పి కనిపించడం లేదు.

- కె.నాగమ్మ, బాలానగర్, ఖాజీపేట మండలం

ఆటో బోల్తా.. డ్రైవర్ మృతి



మృతి చెందిన హుశేన్‌ఖాన్

గాలివీడు : మండలంలోని సి.పురంవాండ్లపల్లె వద్ద ఆటో బోల్తా పడటంతో.. డ్రైవర్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. నూలివీడు కస్బాకు చెందిన పఠాన్ హుశేన్‌ఖాన్ (30) ఆటో నడుపుకుంటూ జీవించే వాడు. గాలివీడు టు నూలివీడుకు ఆటోలో ప్రయాణికులను తీసుకెళ్లేవాడు. ఈ క్రమంలో శనివారం అతివేగంగా నడపడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ హుశేన్ గాయాల పాలయ్యాడు. బంధువులు గమనించి స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగృహానికి తీసుకెళ్లారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చౌక బియ్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న చౌక బియ్యం బస్తాలు

కడప సెవెన్‌రోడ్స్ : ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన 12 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పౌరసరఫరాల శాఖ ఏఎస్ఓ నాగార్జునరెడ్డి, మిల్ ఆర్ఐ నరసింహులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. కడప రైల్వేస్టేషన్ మూడవ ప్లాట్‌ఫాం నుంచి బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా.. సమాచారం రావాడంతో దాడులు నిర్వహించారు. అధికారులు పోలీసులను వెంట బెట్టుకుని వస్తుండడం చూసి బియ్యాన్ని తరలిస్తున్న వారు పారిపోయారు. గుత్తి, గుంతకల్లు, పత్తికొండ ప్రాంతాల నుంచి కడపకు వచ్చి.. ఇంటింటికి తిరిగి కిలో రూ.10 చొప్పున వీరు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితమే రైల్వేస్టేషన్‌లోనే ఏఎస్ఓ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇదే విధంగా బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇంతలోనే మరో 12 క్వింటాళ్లు స్వాధీనం కావడం గమనార్హం. అధికారులు 6ఏ కింద కేసు నమోదు చేశారు. బియ్యాన్ని సమీపంలోని 116వ నంబరు చౌక దుకాణానికి అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

బాలుడు వేలూరుకు తరలింపు



కడప అర్బన్ : కడప నగరంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హౌసింగ్‌బోర్డు కాలనీలో కిడ్నాప్‌నకు గురైన దేవేంద్రారెడ్డి (6)ను మెరుగైన చికిత్స కోసం వేలూరు ఆస్పత్రికి శనివారం తెల్లవారుజామున తరలించారు. దేవేంద్రారెడ్డి శుక్రవారం రాత్రి కిడ్నాప్ అయిన సంఘటన కడప నగరంతోపాటు జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన పోలీసు యంత్రాంగం కేవలం కొన్ని గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతోపాటు పిల్లాడిని సంరక్షించారు. తల్లిదండ్రులు బిడ్డను చూడగానే ఎంతో ఉద్వేగానికి గురయ్యారు. తీవ్ర గాయాలతో ఉన్న బిడ్డను తీసుకుని వెంటనే నగరంలోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం వేలూరుకు తరలించారు. పోలీసుల అదుపులో నిందితుడు ఉన్నట్లు తెలిసింది. ఈ సంఘటనలో ఇంకా ఎవరితోనైనా సంబంధం ఉన్నా అనే విషయంపై వారు ఆరా తీస్తున్నారు.

బావిలో పడి వివాహిత మృతి



బావిలో పడి మృతి చెందిన హేమలత

సిద్దవటం: మండలంలోని మాచుపల్లెకు చెందిన పెసల హేమలత(24) అనే వివాహిత శనివారం పొలం వద్ద ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మాచుపల్లెకు చెందిన హేమలత శనివారం ఉదయం తమ గ్రామం దర్గాకు ఎదురుగా ఉన్న వారి పొలంలో.. వరి నారుమడికి నీరు కట్టేందుకు వెళ్లింది. అక్కడ నీరు నారుమడికి వదిలి పొలంలోనే నడుచుకుంటూ వస్తుండటంతో.. ప్రమాదవశాత్తు కాలు జారి పక్కనే ఉన్న పాడుబడిన బావిలో పడిపోయింది. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న ఓబులమ్మ చూసి కేకలు వేయడంతో.. పొలాల్లో పనులు చేసుకుంటున్న వారు వచ్చి హేమలతను బావిలో నుంచి బయటకు తీశారు. ఆమెను భర్త శివారెడ్డి చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో మృతి చెందింది. ఆ బావికి రక్షణ గోడ లేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హేమలతది వల్లూరు మండలం డి.కొత్తపల్లె గ్రామం. ఈమెను 5 ఏళ్ల క్రితం మాచుపల్లెకు చెందిన పెసల శివారెడ్డి వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి.. శవ పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

హత్య కేసు నిందితుల అరెస్ట్

జమ్మలమడుగు: మండల పరిధిలోని మోరగుడి గ్రామం కోవెలకుంట్ల రహదారిలో ఉన్న బొరుగుల బట్టిలో హత్యకు గురైన అమూల్య కేసులో.. నిందితులైన తండ్రి, కొడుకుతోపాటు వారికి సాయపడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ కె.కృష్ణన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం తన కార్యాలయ ఆవరణలో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అమూల్యకు.. భర్త అయిన ఓబుళరెడ్డికి, మామ అయిన మాలకొండారెడ్డితో కుటుంబ కలహాలు ఎక్కువగా ఉండటంతో పథకం ప్రకారం హత్య చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. అందులో భాగంగా బొరుగుల బట్టీలో గుమస్తాగా పని చేస్తున్న నాగేంద్రకు హత్య చేసేందుకు సహకరిస్తే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి.. మొదటగా రూ.20 వేలు ఇచ్చారని చెప్పారు. దీంతో మాలకొండారెడ్డి తన కుమారుడిని ముందుగానే బెంగళూరుకు పంపి నాగేంద్రతో కలిసి కొట్టి అమూల్యను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారన్నారు. నిందుతులను శనివారం అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దముడియం ఎస్ఐ హరిప్రసాద్ వెళ్లి అరెస్ట్ చేశారని చెప్పారు. ఈ కేసులో ఓబుళరెడ్డి, మాలకొండారెడ్డి, నాగేంద్రను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు వివరించారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

క్యాంపస్ ఎంపికల్లో వైవీయూ విద్యార్థుల ప్రతిభ

- 70 మంది ఉద్యోగాలకు అర్హత
- నైపుణ్యాలు పెంపొందిస్తాం: వీసీ



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో వైవీయూ అధికారులు

వైవీయూ :

యోగివేమన విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ విభాగం, శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో వైవీయూ విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. డిసెంబర్ 20వ తేదీన నిర్వహించిన రాతపరీక్షలో 275 మంది హాజరుకాగా వీరిలో 100 మంది విద్యార్థులు తుది రౌండ్‌కు అర్హత సాధించారు. చివరగా 70 మంది ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా వీరికి వైస్ చాన్సలర్ ఇతర అధికారుల చేతుల మీదుగా నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కోర్సు విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరింత పెంచుకోవాలని సూచించారు. వైవీయూలో ఉన్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా విద్యార్థులకు మరిన్ని వృత్తిపరమైన నైపుణ్యాలు నేర్పించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య కె. చంద్రయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య కె. సత్యనారాయణరెడ్డిలు ప్రసంగించారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వైవీయూ ప్లేస్‌మెంట్ అధికారులు డా. వరప్రభాకర్, చంద్ర ఓబులరెడ్డి, సరిత, శ్రీచైతన్య విద్యాసంస్థల జోనల్ మేనేజర్ నారాయణ, శివ కుమార్, శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కడపలో 5కే రన్

కడప సెవెన్‌రోడ్స్ : కడప నగరంలో ఆదివారం ఉదయం 7 గంటలకు 5కే రన్ నిర్వహిస్తున్నామని జేసీ–2 శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 5వ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని 5కే రన్ ఏర్పాటు చేశామన్నారు. 5కే రన్‌ను గ్రూప్–ఎ, గ్రూప్–బి అనే రెండు గ్రూపులుగా విభజించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ స్కూలు, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, ప్రధాన పాఠశాలల విద్యార్థులు, పీడీలు, పీఈటీలు, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొంటారన్నారు. స్థానిక మున్సిపల్ మెయిన్ హైస్కూలు నుంచి రన్ ప్రారంభం అవుతుందన్నారు. గ్రూప్–ఎలో పాల్గొనేవారు మున్సిపల్ హైస్కూలు నుంచి నెహ్రూ పార్కు, ఎస్పీ బంగ్లా, కోటిరెడ్డి సర్కిల్, సాయిబాబా థియేటర్ మీదుగా సెవెన్‌రోడ్స్‌కు చేరుకుంటారన్నారు. గ్రూప్–బి వారు మున్సిపల్ హైస్కూలు మెయిన్ నుంచి కృష్ణా సర్కిల్, గోకుల్ సర్కిల్, వన్‌టౌన్ మీదుగా సెవెన్‌రోడ్స్‌కు చేరుకుంటారని జేసీ–2 వివరించారు.

నేడు జన్మభూమి గ్రామసభలు

కడప సెవెన్‌రోడ్స్ : జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ఆదివారం జిల్లాలోని 72 గ్రామ పంచాయతీలు, 24 మున్సిపల్ వార్డులలో జరుగుతుందని కలెక్టర్ బాబూరావునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి గ్రామసభలు ప్రారంభమవుతాయని, ప్రజలు పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. జన్మభూమిలో పాల్గొని అర్జీలు సమర్పించే ప్రజలు ఆధార్, సెల్‌ఫోన్ నెంబర్లను తప్పక జతపరచాలని సూచించారు.

నేడు ఐదు జిల్లాల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యపై అవగాహన సదస్సు

రాజంపేట : ఏఐటీఎస్ ఆధ్వర్యంలో ఒకే రోజు ఐదు జిల్లాల్లో ఇంజనీరింగ్, ఫార్మశీ విద్యపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఐటీఎస్ అధినేత చొప్పాగంగిరెడ్డి, వైస్‌చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఈడీ చొప్పా అభిషేక్‌రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే ఈ సదస్సుకు నిపుణులు హాజరై, ఫార్మశీ, ఇంజనీరింగ్ విద్యపై విలువైన సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. నెల్లూరులో హోటల్ భవానీ రెసిడెన్సీ, అనంతపురంలో హోటల్ సప్తగిరి బల్లా, కడపలో మయూరి గార్డెన్స్, కర్నూలులో ఏపీ టూరిజం హరిత హోటల్, ఒంగోలులో హోటల్ సింధూర(టెస్ట్‌రెసిడెన్సీ)లో సదస్సులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉచిత శిక్షణతో ఉపాధి కల్పన

కడప కార్పొరేషన్: ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సింక్రో సర్వే గ్లోబల్ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి కల్పనకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీఎంకేవీవై కేంద్ర కార్యనిర్వాహకురాలు బి. శృతి ఒక ప్రకటనలో తెలిపారు. 2017 డిసెంబర్ మొదటి వారంలో మొదటి బ్యాచ్‌కు ఇంటర్వ్యూలు నిర్వహించామని, ఈనెల 7వ తేది ఆదివారం రెండో బ్యాచ్‌కు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. కో ఆపరేటివ్ కాలనీలోని సంస్థ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగులు విద్యార్హత సర్టిఫికెట్లతోపాటు ఆధార్‌కార్డు, 3 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకొని ఎస్‌బీఐ బ్యాంకు పైన ఉన్న సంస్థ కార్యాలయంలో హాజరుకావాలన్నారు. వివరాలకు 8790370738, 8688965252 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

8 నుంచి ఎస్‌ఎఫ్‌ఐ శిక్షణ తరగతులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ఈనెల 8 నుంచి రెండు రోజుల పాటు జమ్మల మడుగు ప్రాంతంలోని గండికోటలో జరిగే ఎస్‌ఎఫ్‌ఐ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సగిలి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులలో శాస్త్రీయ విద్యా విధానాలపై చైతన్యం నింపేందుకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పుల్లయ్య, పవన్, సాయి పాల్గొన్నారు.

8న జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ ఎంపికలు

కడప స్పోర్ట్స్ : వేంపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పురుషులు, మహిళల విభాగంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ హరికృష్ణ, అధ్యక్ష, కార్యదర్శులు శివశంకర్‌రాజు, లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా జట్టుకు ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలను ఎంపికచేయనున్నట్లు తెలిపారు. ఎంపికై న క్రీడాకారులు ఈనెల 10వ తేదీన తెనాలిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎంపికలకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

18న ఇంటర్వ్యూలకు హాజరు కావాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : 2017–18 సంవత్సరానికి సంబంధించి ఎస్‌ఎస్‌టీఎఫ్ డీసీ పథకం కింద ఇన్నోవా, బొలేరో వాహనాల యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 18వ తేదిన ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లోని జేసీ–2 చాంబర్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి లలితాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు తమ విద్యార్హత, కుల, ఆదాయ, ఆధార్, రేషన్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాడ్జి నెంబరుతో కూడిన ట్రాన్స్‌పోర్టు డ్రైవింగ్ లైసెన్స్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని తెలిపారు. వివరాలకు 08562–240750 నంబరులో సంప్రదించాలన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–ఖాళీ లేవు
వసంతోత్సవం	–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీ లేవు



వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

వైఎస్‌ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

30.3°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్




మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

మన కడప



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982, కడప సిటీ- రామ్మోహన్‌రెడ్డి : 7013547221

ఉక్కు పరిశ్రమ సాధనే లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

కడప వైఎస్సార్ సర్కిల్:

జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించేంతవరకు ఉద్యమాలను కొనసాగిస్తామని ఉక్కు సాధన సమితి ఐక్య వేదిక నాయకులు బి.నారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ప్రైవేటు విద్యా సంస్థల కరస్పాండెంట్లు, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలో పేర్కొన్న మేరకు జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయకపోవడం దారుణమన్నారు. ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీల పేరుతో కాలాయాపన చేస్తూ ప్రజలను మోసగించడం తగదన్నారు. ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమైక్యాంధ్ర ఉద్యమ తరహాలో ఉక్కు ఉద్యమాన్ని చేపట్టాలన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఉక్కు పరిశ్రమ జిల్లాకు దక్కకుండా పోతోందని, ఇప్పటికైనా జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఆయన కోరారు. ఉక్కు సాధన సమితి ఐక్యవేదిక నాయకులు ఓబుల్‌రెడ్డి, ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జోగిరావిరెడ్డి, డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నాయకులు రామకృష్ణారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఎన్‌ఎంయూ సంఘ నాయకులు రామకృష్ణారెడ్డి, ఎన్జీఓ అసోసియేషన్ నాయకులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి టీవీ, ఫ్రిజ్ వితరణ


వృద్ధాశ్రమానికి టీవీని అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

కడప కోటిరెడ్డి సర్కిల్: నగరంలోని సబ్‌జైలు వద్దనున్న చౌడమ్మ వృద్ధాశ్రమానికి హెచ్‌డీబీ ఇన్స్యూరెన్స్ కంపెనీ ప్రతినిధులు టీవీ, ఫ్రిడ్జి వితరణగా అందజేశారు. శనివారం వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌డీబీ ఇన్స్యూయరెన్స్ కంపెనీ అధికారులు మాట్లాడుతూ వృద్ధులకోసం ఇలాంటి పరికరాలు అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రిజ్వాన, సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి

కడప కార్పొరేషన్: బద్వేల్‌లో జరిగిన అగ్నిప్రమాదం వల్ల నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీఎం చంద్రమోహన్‌రాజ్ ఒక ప్రకటనలో కోరారు. నిరాశ్రయులకు షెల్టర్ జోన్ ఏర్పాటు చేసి కొత్త ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయమందించాలి..బద్వేల్ అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం సాయమందించాలని జనసేన నాయకులు సీహెచ్ శివప్రసాద్, శ్రీనివాసులు, శ్రీకాంత్ ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. బాధితులు రాత్రివేళ చలికి చెట్లకింద, రోడ్లపై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ప్రతిభలో మేటి దివ్యాంగులు

- జిల్లాలో దివ్యాంగుల భవన్‌ను ఏర్పాటు చేయాలి.. సభలో వక్తలు


దుప్పట్లు పంపిణీ చేస్తున్న సలావుద్దీన్ తదితరులు

కడప రూరల్: దివ్యాంగులు అత్యంత ప్రతిభావంతులని వక్తలు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆలంఖాన్‌పల్లెలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథులుగా 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడపలో దివ్యాంగుల భవన్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున దుప్పట్లను పంపిణీ చేశారు. పారిశ్రామికవేత్త కె రవీంద్ర, లక్ష్మీనరసింహా, చిన్న సుబ్బయ్య, నాగమల్లయ్య, బీఎన్ బాబు, ప్రభుదేవా పాల్గొన్నారు.

తలాక్ బిల్లు ముస్లిం మహిళలకు వరం

కడప కోటిరెడ్డిసర్కిల్: త్రిపుల్ తలాక్ బిల్లు ముస్లిం మహిళలకు గొప్పవరమని జిల్లా బీజేపీ మహిళా అధ్యక్షురాలు భవానీరెడ్డి తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. త్రిపుల్ తలాక్ బిల్లు మహిళల హక్కుల పరిక్షణకు న్యాయం చేసేదిగా ఉందన్నారు. త్రిపుల్ తలాక్ బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఐవీఆర్ఎస్ విధానం ద్వారా అభిప్రాయం సేకరించిందన్నారు. బీజేపీ నాయకురాలు సరస్వతి పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ జిల్లా | ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

ఎంపీ చొరవతో ఇద్దరికి పీఎం రిలీఫ్ ఫండ్

పులివెందుల : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవతో ఇద్దరికి పీఎం రిలీఫ్ పండ్ మంజూరైంది. ప్రొద్దుటూరుకు చెందిన షాదిక్ హుస్సేన్ బోన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స చెన్నై క్యాన్సర్ ఆసుపత్రిలో చేయించుకుంటున్నాడు. ఆయన దుస్థితిని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తేగా.. అందుకు ఎంపీ స్పందించి ప్రధానమంత్రి కార్యాలయానికి అతని దుస్థితిని లేఖ ద్వారా తెలిపి రూ.1.50లక్షలు మంజూరు చేయించారు. అలాగే రఘురామయ్య లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ హైదరబాద్‌లోని గ్లోబెల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు. ఇతని పరిస్థితిని కూడా ప్రధానమంత్రి కార్యాలయానికి లేఖ ద్వారా తెలిపి రూ.3లక్షలు చికిత్స నిమిత్తం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గండి అంజన్నను దర్శించుకున్న కలెక్టర్

చక్రాయపేట : శ్రీగండి వీరాంజనేయస్వామిని శనివారం కలెక్టర్ బాబురావు నాయుడు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ప్రధాన అర్చకులు కేసరి, రాజారాం స్వాములు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆంజనేయస్వామి చిత్ర పటంతో కూడిన మెమెంటోను కలెక్టర్‌కు అందించారు. ఆయన వెంట శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు సుబ్బరాయుడు, కుళ్లాయప్ప, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఒక సైకిల్‌తో కాలుష్య నివారణ



సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఓఎస్డీ, పోలీసు అధికారులు

వల్లూరు: ప్రతి కుటుంబం కనీసం ఒక సైకిల్‌ను ఉపయోగించడం వలన కాలుష్యాన్ని నివారించడంలో తోడ్పడడమే కాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్న వారమవుతామని ఓఎస్డీ నయూమ్ అజ్మీ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో గత నెల 27 న శ్రీకాకుళంలో ప్రారంభమైన 2018 మోటివేటింగ్ సైకిల్ ర్యాలీ శనివారం వల్లూరు మండలానికి చేరింది. ఈ సందర్భంగా ఓఎస్డీ నయూమ్ అజ్మీతో పాటు అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులురెడ్డి, ఎస్‌బీ డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఓఎస్డీ మాట్లాడుతూ ప్రతి చిన్న అవసరానికి వాహనాలను వాడడం అలవాటుగా మార్చుకోవడం వలన కాలుష్యం పెరిగిపోతోందన్నారు. 1200 కిలో మీటర్ల పాటు సాగే ఈ సైకిల్ ర్యాలీ ఇంధన వినియోగాన్ని, కాలుష్యాన్ని తగ్గించడమే ధ్యేయంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. వల్లూరు వద్ద ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ర్యాలీకి స్వాగతం పలికారు. కమాండెంట్ రామిరెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వణికిస్తున్న జ్వరాలు

▲ మంచంపట్టిన కోనాయపల్లె
▲ వారం రోజుల నుంచి విజృంభిస్తున్న జ్వరాలు
▲ ప్రతి ఇంట్లో జ్వరం, కీళ్ల నొప్పులతో బాధితులు



కోనాయపల్లెలో జ్వరంతో బాధపడుతున్న మమత, కళ్యాణి, శిరీష



వరలక్ష్మి

పెండ్లిమర్రి :

పెండ్లిమర్రి మండలం కోనాయపల్లె గ్రామంలో జ్వరాలు విజృంభించాయి. గ్రామంలో దాదాపు 40 ఇండ్లు ఉన్నాయి. ప్రతి ఇంటిలో ఇద్దరికి ముగ్గరికి జ్వరాలు వచ్చాయి. వారం రోజుల నుంచి జ్వరాలతో ఇబ్బంది పడుతున్నా వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. శనివారం సాక్షి ప్రతినిధులు జ్వర బాధితుల ఫొటోలు తీసుకవచ్చిన తర్వాత మధ్యాహ్నం గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

● గ్రామంలో తాగు నీటిని సరఫరా చేసే పైప్‌లైన్లు లీకేజీ వల్ల కలుషిత నీరు వస్తోందని.. దీని ద్వారా జ్వరం వస్తోందని ప్రజలు అంటున్నారు. వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి జీవిస్తున్నామని.. వైద్యానికి వేలకు వేలు ఖర్చు చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. వారం రోజుల నుంచి జ్వరాలు వస్తున్నా ఒక్క ఏఎన్‌ఎం గానీ, డాక్టర్ గాని రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంట్లో అందరికీ జ్వరాలే..



మాఇంట్లో అందరికీ జ్వరాలు వచ్చాయి. ప్రయివేట్ ఆసుపత్రికి వెళితే వేలకు వేలు డబ్బులు అవుతున్నాయి. గ్రామంలోకి ప్రభుత్వ డాక్టర్లు రావడం లేదు. మేమే అక్కడికి వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోవాలని చెబుతున్నారు. నడిచే దానికి కష్టంగా ఉంది. మేము ఎలా వెళ్లేది. - చంద్రకళ, కోనాయపల్లె, పెండ్లిమర్రి మండలం

అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా

పట్టుగూళ్ల ఉత్పత్తి

కేంద్ర పట్టు పరిశోధన, శిక్షణా సంస్థ మైసూర్ డైరక్టరు డాక్టరు శివప్రసాద్



విలేకరులతో మాట్లాడుతున్న సీఎస్‌ఆర్‌టీఐ డైరక్టరు డాక్టరు శివప్రసాద్, ఇరువైపుల రాయచోటి పరిశోధన కేంద్రం అధికారులు

రాయచోటి:

దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగ్గట్టుగా ఉత్పత్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నామని కేంద్ర పట్టు పరిశోధన, శిక్షణా సంస్థ మైసూర్ డైరక్టరు డాక్టరు శివప్రసాద్ చెప్పారు. రాయచోటి పట్టుపరిశోధన కేంద్రం తనిఖీలో భాగంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టు ఉత్పత్తిలో భారతదేశం స్వయం సమృద్ధిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2020 నాటికి మన దేశానికి కావాల్సినంత పట్టును అందించే స్థాయికి చేరుకోవాలనే ప్రయత్నాలు ముమ్మరం చేశామన్నారు. 2010 నాటికి బైఓల్ట్ రకం ద్వారా 500 టన్నులు మాత్రమే పట్టు ఉత్పత్తి అయ్యేది. 2017వ సంవత్సరంలో 6300 టన్నులకు అధిగమించనున్నామని చెప్పారు. దేశంలో 9 వేల టన్నుల పట్టు దారాం అవసరం ఉందని ఇప్పటికీ 3500 టన్నుల దారాన్ని చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ప్రపంచ దేశాలకు తగ్గకుండా దిగుబడిని ఇచ్చే డబుల్ హైబ్రీడ్ రకం వంగడాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టుగూళ్లను వడుపుకోవడానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఒక యంత్రాన్ని తయారు చేశామన్నారు. బయో కంట్రోల్ ఏజెన్సీని తయారు చేశామని, ప్రస్తుతానికి మైసూరు కేంద్రంగా నడిచే 8 రాష్ట్రాలలో 35 రీసెర్చ్ సెంటర్లు నడుస్తున్నాయన్నారు. ఆటో రీలింగ్ యూనిట్స్‌లో 2000 కిలోల గూళ్ల నుంచి దారం తీసేందుకు 34 యంత్రాలను ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎ.పిలో హిందూపూర్, మదనపల్లె, కుప్పం, చేబ్రోలు(ఈస్ట్ గోదావరి)లలో ఆటో రీలింగ్ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. ఈ యంత్రాలు 1.63 కోట్ల రూపాయలు విలువ చేస్తాయని ప్రభుత్వం వీటికి 90 శాతం సబ్సిడి ఇస్తుందన్నారు. అదనంగా మరో రెండు కోట్ల రూపాయలు నిర్వహకునికి ఖర్చు అవుతుందన్నారు. ఈ కేంద్రాల ద్వారా మంచి ఆదాయాన్ని, అనేకమందికి ఉపాధిని కల్పిస్తాయన్నారు. దేశ వ్యాప్తంగా 28 కేంద్రాలను ఏర్పాటు చేసి పట్టును తీసేందుకు విస్తరించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతక ముందుగా జిల్లాలోని పట్టు పరిశోధన కేంద్రం ద్వారా జరుగుతున్న పట్టు ఉత్పత్తిపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా ఆర్‌ఎస్‌ఆర్‌ఎస్ జాయింట్ డైరక్టరు ఎం.ఎ.శాంతన్‌బాబు, రాయచోటి రీసెర్చ్ కేంద్రం అసిస్టెంట్ డైరక్టరు ఎ.వేణుగోపాల్, ఎ.ఎస్.ఒ మోహన్‌బాబు, ఎస్.ఒ మునియప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ హయాంలోనే అభివృద్ధి

రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి అర్బన్ : వైఎస్‌ఆర్ హయాంలోనే రాయచోటికి రింగురోడ్డు, పాలిటెక్నిక్ కళాశాల, వెలిగల్లు, రోళ్లమడుగు తాగునీటి పథకం తదితర అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నేత రమేష్‌రెడ్డి రాయచోటి ప్రాంతాభివృద్ధికి చేసిన కృషి ఏమిటో చెప్పాలన్నారు. అధికారం ఎటువైపు ఉంటే అటువైపు మొగ్గడం, అనధికార ఎమ్మెల్యేగా వ్యవహరించడం రమేష్‌రెడ్డికే చెల్లిందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్‌లో, టీడీపీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో రమేష్‌రెడ్డి చేరడం అందరికీ తెలిసిందేనన్నారు. వైఎస్‌ఆర్ ఆశీస్సులు, ప్రజామద్దతుతో తాను మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని... రమేష్‌రెడ్డిలాగా దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకునేందుకు తాను పార్టీలు మార్చలేదంటూ ఆయన మండిపడ్డారు. టీడీపీ హయాంలో చేపట్టిన నీరు – చెట్టు పనులలో రమేష్‌రెడ్డి ఎంత దోచుకున్నారో అందరికీ తెలిసిందేనన్నారు. ప్రాజెక్టులన్నీ వైఎస్‌ఆర్ హయాంలో సింహ భాగం అయిపోయాయని... మిగిలిన కొద్ది శాతం పనులను కూడా టీడీపీ నేతలు పూర్తిచేయించలేక మరొకరిపై పడి ఏడవడం ఎందుకంటూ ప్రశ్నించారు. గ్రామసభలలో ప్రజాసమస్యలను పరిష్కరించాల్సింది పోగా ఆ విషయంపై మాట్లాడిన తనపై వాగ్వివాదానికి దిగడం ఎంతవరకు సమంజసం అన్నారు. జన్మభూమి గ్రామసభలో వేదికపై ఏ హోదాతో రమేష్‌రెడ్డి కూర్చున్నారో, అధికారులపై పెత్తనం చలాయిస్తున్నారనేది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందన్నారు. సమావేశంలో ఆయనతో పాటు మున్సి పల్ చైర్‌పర్సన్ నసీబూన్‌ఖానం, వైఎస్‌ఆర్‌సీపీ నేత మదన్‌మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జన్మభూమితో ఒరిగిందేమీ లేదు

కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం అర్బన్ : 'జన్మభూమితో పేదలకు ఒరిగిందేమీ లేదు.. రాష్ట్రంలో ఈ కార్యక్రమం ద్వారా అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు.. పేదలు ఎంతో ఆశపడి సభలకు వస్తే పోలీసులతో అడ్డగిస్తున్నారు.. జిల్లాలో కేవలం 20వేలు పింఛన్లు, 14 వేలు రేషన్ కార్డులు ఇచ్చారు. ప్రజా సాధికార సర్వేలో లక్షల మంది అర్హులు ఉన్నారని.. వారందరికీ న్యాయం చేయాలిగదా.. నాలుగేళ్లలో టీడీపీ అందరినీ మోసం చేస్తోంది..' అని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాల కోసం పేదలు దరఖాస్తు చేసుకుంటే జన్మభూమి కమిటీ వారు వారి నుంచి లంచాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వ్యక్తులు జన్మభూమి సభల వేదికలపై ఉంటున్నారని.. ఇది సిగ్గుచేటన్నారు. టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లతో ప్రభుత్వం జన్మభూమి నిర్వహించడం వలన ప్రజా స్వామ్యాన్ని సీఎం చంద్రబాబు అపహాస్యం చేస్తున్నట్లు ఉందన్నారు. పులివెందుల జన్మభూమిలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా సీఎం సమక్ష్యంలోనే రౌడీషీటర్లు ఎంపీ మైక్ లాక్కోవడాన్ని ప్రజలంతా చూశారన్నారు. నిజాలు మాట్లాడుతున్న ఎంపీ ప్రసంగాన్ని అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కలెక్టర్, అధికారులు సీఎం తొత్తుగా పని చేస్తున్నారన్నారు. 2016 రబీ సీజన్‌కు సంబంధించి ఇన్సూరెన్స్ విషయంలో రైతులకు అన్యాయం జరిగిందని.. సంక్రాంతి లోపు ఇన్సూరెన్సు చెల్లించాలని.. లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. వైఎస్‌ఆర్ సీపీ నేతలు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎన్.సి.పుల్లారెడ్డి, సుదా కొండారెడ్డి, పి.వి, క్రిష్ణారెడ్డి, మునిరెడ్డి, సునీల్‌రెడ్డి, జగన్, చిన్ని, సురేష్, శివారెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకు మెరుగైన సేవలు అందించాలి

- యూకో బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవంలో ఎల్‌డీఎం


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎల్‌డీఎం, బ్యాంకు మేనేజర్

కడప అగ్రికల్చర్: ఖాతాదారులకు బ్యాంకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ ఆంజనేయాచారి అన్నారు. శనివారం నగరంలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న యూకో బ్యాంకు కడపశాఖ 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజరు మాట్లాడుతూ బ్యాంకులు ఖాతాదారులకు రుణాలు ఇవ్వడం, తిరిగి రాబట్టడం వరకే పరిమితి కాకుండా సేవా దృక్పథంతో పని చేయాలన్నారు. రైతులు, ఇతర వర్గాల వారు అభివృద్ధి చెందేలా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. బ్యాంకు మేనేజర్ ఓబులేశు మాట్లాడుతూ తమ బ్యాంకు రుణాలు ఇవ్వడమే కాకుండాసామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ముందుగా రక్తదాన శిభిరాన్ని ఎల్‌డీఎం ప్రారంభించారు. అసిస్టెంట్ మేనేజర్ శశికాంత్, బోగా పార్వతమ్మ రక్తదాన సేవా సమితి నిర్వహకులు రాజు, సిబ్బంది నాగార్జున, ఉపేంద్ర, మాధవీలత, నాగరాజు పాల్గొన్నారు.

వన్‌స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేసిన పర్వీన్‌బాను

కడప కోటిరెడ్డిసర్కిల్: జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న రిమ్స్‌లోని వన్‌స్టాప్ సెంటర్‌ను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలకు, వారి రక్షణకు కృషి చేస్తూ వారిలో మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. ఐసీడీఎస్ పీడీ మమత, లీగల్ కౌన్సిలర్ పర్వీన్‌నాజ్, అడ్మినిస్ట్రేటర్ అశ్విని, సునీత పాల్గొన్నారు.

బ్యాంకు కంట్రోలర్లు సబ్సిడీలను అందజేయాలి

కడప అగ్రికల్చర్: జిల్లాలోని అన్ని బ్యాంకుల కంట్రోలర్లు ప్రభుత్వ పథకాల కింద మంజూరైన సబ్సిడీలను లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ ఆంజనేయాచారి అన్నారు. శనివారం ఏడురోడ్ల కూడలిలోని బ్యాంకు కార్యాలయంలో 'సాక్షి'తో మాట్లాడారు. 2017–18 ఆర్థిక సంవత్సరానికిగాను కాపు,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు 15295 అకౌంట్లకు రూ.148.73 కోట్ల సబ్సిడీ ఇవ్వాలని లక్ష్యం నిర్ణయించారన్నారు. ఇప్పటి వరకు 10724 అకౌంట్లను ఎంపిక చేయగా రూ.79.30 కోట్ల సబ్సిడీ మంజూరైందన్నారు. దీంట్లో 9138 అకౌంట్లకు రూ.67.67 కోట్ల సబ్సిడీ చేరిందన్నారు. ఎస్ఎల్‌బీసీ, ఏపీ ప్రభుత్వం కలిసి ఈనెల 11వ తేదీ లోపల మంజూరైన సబ్సిడీ అకౌంట్లకు పడేలా చూడాలని బ్యాంకు కంట్రోలర్లను కోరారు. దీనిపై కలెక్టర్ బాబురావు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని, అందువల్ల ప్రతి బ్యాంకరు తగు శ్రద్ధ తీసుకుని అకౌంట్లకు సబ్సిడీ జమైందో లేదో చూడాలన్నారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

- వీడ్కోలు సమావేశంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి


కృష్ణను సన్మానిస్తున్న డాక్టర్ రామచంద్రారెడ్డి, మాజీ సైనికులు

వైవీయూ: ఉద్యోగులకు పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి డాక్టర్ ఎం. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి.కృష్ణ సూపరింటెండెంట్‌గా పదోన్నతిపై ఒంగోలుకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో డాక్టర్ ఎం. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీలు సహజమని.. అయితే పదోన్నతి పొంది బదిలీ కావడం ఉత్సాహాన్నిస్తుందన్నారు. జిల్లాలో పనిచేసిన కాలంలో మాజీ సైనికులకు చక్కటి సేవలందించి వారి మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. అనంతరం మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు, సిబ్బంది ఆయన్ను సన్మానించారు. సన్మానగ్రహీత కృష్ణ మాట్లాడుతూ తన పట్ల చూపిన ఆదరాభిమానాలు మరువలేనన్నారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు యల్లారెడ్డి, చెంద్రాయుడు, వీరన్న, ఓబన్న, బ్రహ్మారెడ్డి, ఓబులేసు, పీరయ్య పాల్గొన్నారు.

పరీక్షల వేళ... ప్రచారం గోల

- జన్మభూమి–మాఊరు సభల్లో ప్రచారాస్త్రాలుగా విద్యార్థులు
- ఇప్పటికే పూర్తికాని సిలబస్, సమీపిస్తున్న పరీక్షలు
- విద్యార్థుల్లో ఆందోళన



పోరుమామిళ్లలో జన్మభూమి సభలకు బయలుదేరుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు

బద్వేలు:

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వమే వారికి శత్రువుగా మారింది. పరీక్షల వేళ వారికి సహకరించాల్సింది పోయి ప్రచారాస్త్రాలుగా వాడుకుంటే అంతకంటే ఘోరమైన పరిస్థితి మరొకటి ఉండదేమో. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి ఇలానే ఉంది. విద్యార్థులు రోడ్ల వెంట తిరగాలని స్వయంగా ఇంటర్ బోర్డు కమిషనరేట్ నుంచే ఆదేశాలు వస్తే వారేం చేయగలరు. కార్యక్రమం ఏదైనా, సందర్భం ఏదైనా నేటి ప్రభుత్వం తన పంథాను మార్చుకోవడం లేదు. తమ తరుపున ప్రచారం చేసేందుకు జన్మభూమి–మాఊరు సభల సాక్షిగా విద్యార్థులను రోడ్ల వెంట తిప్పుతూ పథకాలను వల్లే వేయిస్తున్నారు. వార్షిక పరీక్షలు సమీపంచిన వేళ ఈ గోల ఏమిటని అధ్యాపకులు, విద్యార్థులు వాపోతున్నారు.

పరీక్షలు సమయంలో.. ఇప్పటికే చాలా కళాశాలలో సిలబస్ పూర్తికాకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులున్నాయి. జన్మభూమి కార్యక్రమం ముగియగానే మళ్లీ సంక్రాంతి సెలవులు రానున్నాయి. ఈ ఏడాది ప్రీఫైనల్ పరీక్షలు కూడా నిర్వహించే సమయం కూడా కనిపించడం లేదు. జనవరి 27న పర్యావరణ విద్య, 29న మానవతా విలువలపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇవి ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి. వీటి తర్వాత ఒకటో తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అదే నెల చివరివారంలో థియరీ పరీక్షలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో తాము చదువుకోవాలా, ప్రభుత్వం తరుపున ప్రచారం చేయాలా అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే మరుగుదొడ్లపై సర్వే చేశారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఉదయలక్ష్మి పేరిట జన్మభూమి కార్యక్రమాలకు విద్యార్థులను పంపాలని ఆదేశాలు రావడంతోనే తాము వారిని పంపుతున్నామని ఆయా కళాశాల సిబ్బంది చెబుతున్నారు. కాగా జన్మభూమి కోసం ఆదివారం కూడా పాఠశాలలను నడపాలని స్వయంగా కలెక్టరే ఆదేశాలు జారీచేయడం గమనార్హం.

పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ వరకు.. వీరితో పాటు పాఠశాలల విద్యార్థులు, డిగ్రీ కళాశాల విద్యార్థులను కూడా జన్మభూమిలో భాగస్వాములను చేయాలని రాష్ట్రస్థాయిలో ఆదేశాలు రావడంతో పలుప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో కూడా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇప్పటికి సిలబస్ పూర్తికాలేదు. పదో తరగతి విద్యార్థులకైతే సిలబస్ పూర్తి చేయడానికి ప్రత్యేక తరగతులు పెడుతున్నారు. ఇలాంటి కీలక సమయంలో విద్యార్థులకు సహకరించాల్సింది పోయి వారిని ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలా వాడుకుంటారనే ప్రశ్నలు వస్తున్నాయి.

విమర్శల వెల్లువ

ప్రభుత్వ కళాశాలలో ఉండేవారిలో చాలామంది పేద విద్యార్థులే. వారికి నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం వాడుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి–మాఊరు సభలు జిల్లాలో గత మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థులను కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం రోడ్ల వెంట తిప్పుతున్నారు. మండుటెండలో విద్యార్థుల అవస్థలు చూస్తున్న వారి తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా 36 ప్రభుత్వ, 23 ప్రయివేట్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థుల పరిస్థితి ఇలానే ఉంది. వీరితో పాటు ఆయా ప్రయివేట్ కళాశాలలకు సైతం విద్యార్థులను జన్మభూమి కార్యక్రమంలో భాగస్వాములను చేసి ర్యాలీలు, సభల్లో పాల్గొనేలా చూడాలని ఆదేశాలు అందుతున్నాయి. ఈ నెల 11వ తేదీ వరకు ఇదే పరిస్థితిని కొనసాగించాలని ఆదేశాలు చెబుతున్నాయి.

కార్యకర్తల్లా వినియోగిస్తారా?:



విద్యార్థుల సమస్యలు పరిష్కంచమంటే రోడ్డు ఎక్కుతారా? అని ప్రశ్నించిన చంద్రబాబు ఇప్పడు జన్మభూమి ప్రచారం కోసం విద్యార్థులను ఎలా రోడ్డెకించారో చెప్పా లి. పరీక్షల కాలమని తెలిసినా వారీతో రోడ్ల వెంట ర్యాలీలు, పథకాల ప్రచారం చేయించడం ఎంతవరకు సమంజసం. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులను వినియోగించరేందుకు? –మనోహర్‌రెడ్డి, ఏబీవీపీ నాయకులు

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రామకోటిరెడ్డి

కడప కల్చరల్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రామకోటి రెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డైరెక్టర్లుగా ఊరగాయల రాంబసిరెడ్డి, సయ్యద్ హమీద్‌బుఖారి, గంగరాజు వెంకటేశ్వర, రామిరెడ్డి నరసింహా రెడ్డి, జింకా సుబ్రమణ్యంను ప్రభుత్వం నియమించింది. శనివారం చైర్మన్‌తోపాటు జింకా సుబ్రమణ్యం మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకోటిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మూడేళ్ల క్రితం తాను చైర్మన్‌గా ఉన్నప్పుడు జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుంచి రూ. 2 కోట్ల నిధులను రాబట్టామన్నారు. ఆ నిధులను ప్రస్తుతం గ్రంథాలయ భవన నిర్మాణాలు, మరమ్మతులు, ఫర్నీచర్, పుస్తకాల కొనుగోలు, పాఠకుల సౌకర్యాల కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో గత చైర్మన్ చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేస్తామని, సంస్థ


రామకోటిరెడ్డికి అభినందనలు తెలుపుతున్న గ్రంథాలయ సిబ్బంది

అభినందనలు: ఈ సందర్భంగా నూతన చైర్మన్ రామకోటిరెడ్డి బంధుమిత్రులు, ఆత్మీయులు ఆయనకు అభినందనలు తెలిపారు. గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి నాదెండ్ల బాబ్జి అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ అభివృద్ధికి కార్మికుడి చేయూత అవసరం

- ఎన్‌ఎంయూ జోనల్ కమిటీ సమావేశంలో ఈడీ రామారావు


మాట్లాడుతున్న కడప ఈడి రామారావు

కడప అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం ప్రతి కార్మికుడి చేయూత అవసరమని ఆర్టీసీ కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు అన్నారు. శనివారం నగరంలోని రీజనల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఏదైనా సమస్యలుంటే తమవంతు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎన్‌ఎంయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పీవీ రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీ శివారెడ్డి, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, కడప రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు నాగముని, సుధాకర్ ఎన్‌ఎంయూ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఈడీ, ఆర్‌ఎంను ఘనంగా సన్మానించారు.

ఉర్దూ మహాసభలను జయప్రదం చేయాలి

కడప కోటిరెడ్డి సర్కిల్: కడపలో ఏప్రిల్ 28, 29 తేదీల్లో జరిగే ఉర్దూ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను తెలిపారు. శనివారం నగరంలోని అల్ హబీబా కళాశాలలో ముస్లింల ఐక్యవేదిక, ఏపీ మైనార్టీ ఎంప్లాయీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఉర్దూ అభివృద్ధికి ముస్లింలు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆమె కోరారు. అలాగే ఉర్దూ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. వైద్యులు మహబూబ్‌పీరా,నగర ముస్లిం ప్రముఖులు అమీర్‌బాబు, నజీర్ అహ్మద్, ఏపీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎం వలీ, సలహాదారు అఫ్సర్‌బాషా, రాష్ట్ర కార్యదర్శి ఫర్హతుల్లా, అక్బర్‌ఖాన్, స్టెప్ సీఈఓ మమత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

Praja Sankalpa Yaatra





సంకల్పానికి సలాం

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..



...చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.



VEHICLE SALE

■ **SALE - A Brand New-2016** Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]



TET / DSC హిందీ కోచింగ్

■ భవిత + మధీనా TET / DSC హిందీ కోచింగ్ సెంటర్. అన్ని సబ్జెక్టులు హిందీలో బోధించబడును. TET పాసైనవారు మాత్రమే DSC కి అర్హులు. గాంధీనగర్, కర్నూలు. సెల్: 93912 34134, 94407 38608. [L-688692]

ఆర్మీ ఉద్యోగాలకు శిక్షణ

■ ఫిజికల్/ మెడికల్ టెస్ట్ పాసైన వారికి వ్రాత పరీక్షలకు శిక్షణ, సీనియర్ మాజీ డిఫెన్స్ అధికారులచే ప్రారంభించబడి ఇప్పుడు కడప పట్టణములో డిఫెన్స్ ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చుటకు భారతదేశంలో అన్ని అర్హతలు కగిన ఏకైక అకాడమి. ఆసక్తిగలవారు సంప్రదించగలరు. క్లాసులు ప్రారంభం : 18.1.2018. మేజర్ అకాడమి, సైనిక భవన్ దగ్గర, స్పెన్సర్స్ వెనుక, సింహపురి కాలనీ, కడప-2. సెల్: 9849282079. [C-699307]



LAND FOR SLAE

■ హైదరాబాద్‌లో తుర్కాన్‌పేట గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్ద అంబర్‌పేట్, తుర్కయాంజాల్, కోహెడ, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును సంప్ర॥ 9849688626. [HA-5353]

■ పాత కడప నుంచి 11/2K.Mదూరంలో 4 సెంట్లలోఅన్ని వసతులతో కూడిన ఇళ్ళు స్థలకుటీర పరిశ్రమలకు, ఇతర అవసరాలకు బాడుగకు ఇవ్వబడును లేదా అమ్మబడును. సం॥9059821287, 8886497960 [C-699356]

PLOT FOR SALE

■ **PLOT ON** the Mainroad one House Behind ABU KHALID HOTEL, ALMASPET Circle, 8/1181, Kadapa 08446536665,09657748373. [C-699308]

WANTED FOR PLOT

■ కడప టౌన్ నందు రోడ్డు ప్రక్కన 2 సెంట్ల స్థలం లేదా రూమ్ కొనుటకు కావలెను. సం॥9502794060. [C-699319]

పండ్లతోట అమ్మకం

■ 134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]



BUSINESS SERVICE



■ మీరు మీ ఇంటి వద్ద ఉండి చాక్ పీసులు తయారు చేస్తూ మంచి ఆదాయము పొంద గలరు. వివరాలకు సంప్ర : 86864 94896. [NA-1324]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్: తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మెషిన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 90520 22510 [G-676446]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీ మాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V- 688784]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీనివాసా కాండిల్స్ & డాల్స్. ఫోన్: 99404 68903 / 73974 93501. [V- 688783]

■ ఫ్రాంచైజీ అవకాశం: బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, లోకల్ జాబ్స్ వంటి సర్వీసులు అందించే కన్సల్టెన్సీ సంస్థకి జిల్లా వ్యాప్తంగా ఫ్రాంచైజీ/ఏజెంట్స్ కావలెను. పెట్టుబడి మీ పరిచయాలే. నవీన్. 98855 39115 [G-650]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-694987]

■ అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు, హైడ్రాలిక్ మిషన్స్ కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం. తయారు అయినవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజస్. RJY. Cell : 9393332227. [R-751]

■ **(Novopay) RBL Bank CSP** Points మినీ బ్యాంక్ (Aadhar ఆధారంగా అన్ని బ్యాంకులు నుండి నగదు విత్ డ్రా డిపాజిట్ ట్రాన్స్‌ఫర్ చేయవచ్చును). కావున జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మరియు గ్రామాల వారీగా వినియోగదారుల సేవా కేంద్రం కొరకు ఏజెంట్లు కావలెను. పింఛన్లు ఇవ్వవచ్చును. ఆసక్తి కలిగినవారు సంప్రదించండి. Cell: 9951568809. [ONLINE-5163]

కొవ్వొత్తుల తయారి

■ శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర॥ ✆ 76609 89825 [O-595358]



GOLD FINANCE

■ **Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

TOURS & TRAVELS



■ శ్రీ మంజునాథ టూరిస్ట్: దక్షిణ దేశ యాత్ర 19 రోజులు, 12 రోజులు. ఆంధ్రా టూర్ – 7 రోజులు, షిర్డీ టూర్ – 8 రోజులు, ఉత్తరదేశ యాత్ర – 15 రోజులు కాశీ యాత్ర, 36 రోజులు కాశీ యాత్ర (11 జ్యోతిర్లింగాలు), 20 రోజుల కాశీ యాత్ర, 8 రోజులు మినీ కాశీ యాత్ర. సంప్ర: కర్నూలు. 94901 97582, 94402 55128. [L-700533]

BEAUTY CARE



■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్ బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్ ఫిట్ ఆయిల్స్(450/-), ఆర్థిక స్తోమత కల్గిన ఏరియా డీలర్: 9866966117. [T-0890598]

MARRIAGE SERVICES



వివాహవేదిక

■ తేది : 11.02.18 న ఆదివారం, తిరుపతి లో శ్రీ వెంకటగాయిత్రి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక జరుగును. crkseshagirirao@gmail.com 9440271154, 8121223163, 9030360156, [T-6928]

వధువు కావలెను

■ మున్నూరు కాపు విడో 40 yrs తెలుపు సొంత ఇండస్ట్రీస్ గల వరుడుకు విడో లేదా డైవర్సీ వధువు 35 yrs పైన తెలుపు, P.G., పిల్లలున్న OK కుల ప్రసక్తి లేదు. T.P.T. S.V.మ్యారేజ్ సర్వీస్, డైరెక్ట్ 9885464268. [C-699304]

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో

■ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మ్యారేజ్ లింక్స్ నందు అన్ని కులాల వారికి మ్యారేజెస్ చూడబడును. సికిందర్ ఆటో మొబైల్స్ ప్రక్కన చిలకలబావి దగ్గర, కడప సంప్ర: 9441207899, 9398539129. [C-699309]

MARRIAGE SERVICES

■ భర్త, పిల్లలు ఎవ్వరూ లేని ఒంటరి విడోమహిళ ఆటో వ్యాపారి (60 సం॥లు), పాకనాటిరెడ్డికి భార్యగా కావలెను. సంప్ర : 95536 41458. [NA-1316]

వధువు కావలెను

■ మున్నూరు కాపు విడో 40 yrs తెలుపు సొంత ఇండస్ట్రీస్ గల వరుడుకు విడో లేదా డైవర్సీ వధువు 35 yrs పైన తెలుపు, P.G., పిల్లలున్న OK కుల ప్రసక్తి లేదు. T.P.T. S.V.మ్యారేజ్ సర్వీస్, డైరెక్ట్ 9885464268. [C-699320]



HEALTH CARE




EYE CARE CENTRE

■ డా॥ ప్రీతిమొహంతి, Ex. Chief Surgeon, Vasan in TPT శుక్లం ఆపరేషన్ అనుభవజ్ఞులు. రైల్వే కోడూరు, డా॥ అయూబ్‌ఖాన్ హాస్పిటల్ ప్రతి నెల 1వ & 3వ ఆదివారం. ✆ 0877-2282286, 9393458357 [T-4743]

AYURVEDA


■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

RHEUMATOLOGY




■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-6979]

ENDOCRINOLOGY



■ డా.ఎ.శైలజ,MD,DM,తిరుపతిలో షుగర్,థైరాయిడ్&హార్మోన్ సమస్యలకు సూపర్‌స్పెషాలిటి వైద్యసేవలు అందిస్తున్న ఏకైక ఎండోక్రైనాలజి హాస్పిటల్,తిరుమలహాస్పిటల్స్10-25-3-119,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,0877-2226609,9515614824. [T-6340]

GASTROENTEROLOGIST



■ డా॥S.అన్వర్‌బాషా MBBS; DNB (Gen Surg) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ(Ex.SVIMS) ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్,గర్భసంచిఆపరేషన్లు.వీడియో-ఎండోస్కోపి ద్వారా అల్సర్,అసిడిటి,గ్యాస్‌ట్రబుల్, అజీర్ణ ము,గుండెల్లోమంట,తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/చికిత్స.హెర్నియా,థైరాయిడ్, రొమ్ముట్యూమర్లు,క్యాన్సర్,ఫైల్స్,ఫిస్టులా,ఫిజర్స్, హైడ్రోసిల్‌కుఆపరేషన్లు.జాండిస్,లివర్‌జబ్బులు,డయాబెటిక్ ఫుట్‌కేర్. M.M.Hospital, D.No. 18-1-92/B,యశోదానగర్,Opp.ఆంధ్రాబ్యాంక్, K.T.రోడ్డు,తిరుపతి,2255226, 8500051279. [T-881840]

NEURO



■ డా॥ M.సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2250600, 9949916060. [T-5881]



■ కడప జిల్లాలో ప్రముఖ కంపెనీ నందు పర్మినెంటుగా పార్ట్/ఫుల్‌టైమ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు అర్జంటుగా కావలెను. ఎటువంటి జాయినింగ్ ఫీజు లేదు. డైరెక్ట్ సం॥9704243691. [C-699312]

■ **Digital Adds** సంస్థకు కడప లో మార్కెటింగ్ చేయుటక సేల్స్‌మెన్స్ (M/F) కావలెను. వెంటనే సంప్రదించండి : 9966675202, 9704932251. [C-907023]

■ **APSSDC** ఆధ్వర్యంలో కడప జిల్లాలోని, SC యువతకు Solar Energy నందు ఉచిత శిక్షణ మరియు జిల్లాలోనే ఉద్యోగ అవకాశం. కేవలం 30 మందికి మాత్రమే సం॥ 8121105210,8977892720 [C-699451]

■ రెడ్డిస్ ఆడపిల్ల వెల్‌ఫేర్ అను సంస్థను స్థాపిస్తున్నాము ప్రతి ఊరి నుండి Raw Founders ను తీసుకొనబడును. (రెడ్డిస్ మాత్రమే) సంప్ర: 8328404667 [C-885387]

■ ప్రముఖ సంస్థ నందు కడపలో ఫ్రీగా కంప్యూటర్ ఆపరేటర్ 2 వీలర్ మెకానిక్ కోర్సుతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును. హాస్టల్ ఫ్రీ. అర్హత: 10th-డిగ్రీ. 9100448452. [C-699362]

■ సాయిశ్రీ మల్టిస్పెషాలిటి హాస్పిటల్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్, Duty Docotors (M.B.B.S) కావలెను. సం॥ హామస్‌పెట, ప్రొద్దుటూరు,9494641010 [C-0885383]

■ **Cosmetics** తయారుచేయు సంస్థకు ప్రొద్దుటూరులో పనిచేయుటకు Sales Executives కావలెను. Exp/Fresh, Cont : 7093719600. [C-699316]

■ **కావలెను** ప్రముఖవాటర్ ఫిల్టర్ల చిమ్మిలు, గజర్లు ప్రొద్దుటూరులో అమ్ముటకు సెల్స్ ఎగ్జిక్యూటివ్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 5000/- సం॥9246946424, 850070005. [C-699453]

■ కడప టౌన్‌లో సెక్యూరిటిగార్డ్సు కావలెను. వయస్సు 22-40 ఆకర్షణీయమైన జీతం సం॥7075904906, 9441514326 [C-699322]

■ Mobile TV చానల్స్ నందు వర్క్ చేయుటకు గ్రామ, మండల, నియోజకవర్గస్థాయిలో విలేకర్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్ ఇవ్వబడును. సం॥8985997643, 9676901189. [C-883882]

■ కడపలో నూతనంగా ప్రారంభిస్తున్న స్కూల్లో పని చేయుటకు అనుభవం గల PRO's కావలెను. సంప్ర : 9900041111. [C-699358]

■ మీ జిల్లాలోని LTD కంపెనీలకు సూపర్‌వైజర్స్ హెల్పర్స్ ఇన్‌చార్జ్, టీం లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+ భోజనం ఫ్రీ. 96406 56625, 96407 05668 [G-685]

■ ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హత: 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ ఆర్యవైశ్య నిరుద్యోగులకు ఉపాధి కల్పన. విద్యార్థులకు వ్యాపారం చేసుకునే వారికి పెట్టుబడి అవకాశం కల్పించబడును. శ్రీఆర్య వైశ్య సేవా సంఘ్ గుంటూరు.email:thegandhimargh@gmail.com 9491942897 [G-676379]

■ **Wanted Sales Representatives** for Reputed Surgical Organization in AP (Attractive Package) Mail your to skms.ag@gmail.com [L-604000]

■ **Medical Job Fair Reauired BMMS** & MD (HOMEO), Doctors, Pro. Managers, Front Office Excutives for Corporate Homeopathy Clinic. 9052542325 [H-695812]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్ర: 99488 50862, 99488 50896 [G-645]

■ తిరుపతిలోని ప్రముఖవ్యాపార సంస్థలో ఉద్యోగములు కలవు.ఎలక్ట్రీషియన్(ఎలక్ట్రికల్ డిప్లొమా/ఐటిఐ).వర్క్‌సూపర్‌వైజర్స్10th/ఇంటర్. ఆఫీస్ బాయ్స్ 10th Pass/Fail. ఆసక్తి కలవారు మీ పూర్తి బయోడేటాను ఫోన్ నెంబరు తప్పనిసరిగా వ్రాసి పోస్ట్‌బాక్స్ నెం.126 S.V. యూనివర్సిటీ పోస్టాఫీసు తిరుపతి అడ్రస్సుకు పంపగలరు. [T-218]

■ వెంటనే కావలెను. ప్రముఖ షాపింగ్ మాల్, డ్రస్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, కడప నందు పని చేయుటకు ఆసక్తి గల సేల్స్‌మెన్స్, సేల్స్ ఉమెన్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, క్యాషియర్స్ వెంటనే కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఇంటర్వ్యూ తేది: 07-01-2018 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సంప్రదించగలరు. [L-8023]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SUNDAY SPECIAL



దాతల వద్దకే...

రక్త సేకరణ వాహనం

- జిల్లా ఆస్పత్రి తరపున ఏర్పాటు
- జిల్లా వ్యాప్తంగా తిరుగుతుంది
- సత్ఫలితాలిస్తున్న వైనం

ప్రొద్దుటూరు క్రైం :

ఎవరైనా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలంటే సమీపంలోని రక్తనిధి కేంద్రానికి వెళ్లేవారు. లేదంటే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు అక్కడికి వెళ్లి రక్తం ఇచ్చే పరిస్థితి ఉండేది. దూర ప్రాంతాలకు వెళ్లాలంటే.. దాతలు ఒకింత ఇబ్బంది పడే వారు. రక్తదానం చేయాలని ఉన్నా.. పెద్దగా ఆసక్తి చూపే వారు కాదు. ఫలితంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. వ్యాధులు, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రక్తదాతలను పెంచాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది. రక్తం మార్కెట్‌లో దొరికే వస్తువు కాదు.. దాతలు ఇవ్వడం వల్ల ప్రమాదంలో ఉన్న వేరొకరికి ఎక్కించడం సాధ్యం అవుతుంది. రక్తదాతలను ప్రోత్సహించడమే గాక రక్తదానంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో.. ప్రభుత్వం సంచార రక్తసేకరణ వాహనాన్ని ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసింది. వాహనం జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ దాతల నుంచి రక్తాన్ని సేకరిస్తోంది. ఇటీవల రక్తదానం చేసే వారి సంఖ్య కొంత మేర పెరిగినట్లు వైద్యాధికారులు చెబుతున్నారు.

విశేష స్పందన

ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో రక్తనిధి కేంద్రం ఉంది. బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తరచూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి, రక్తాన్ని సేకరించే వారు. అయినా కొన్ని గ్రూపుల కొరత ఉండేది. జిల్లా ఆస్పత్రికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన గర్భిణులు కాన్పు నిమిత్తం వస్తుంటారు. సిజేరియన్ సమయంలో వారికి రక్తం ఎక్కించాల్సి వస్తుంది. రోడ్డు ప్రమాద కేసులు కూడా ఆస్పత్రికి ఎక్కువగా వస్తుంటాయి. క్షతగాత్రులకు అత్యవసర సమయంలో బ్లడ్‌బ్యాంక్ నుంచే రక్తం ఎక్కిస్తారు. ఆస్పత్రిలో ఉన్న కొందరు రోగులు దాతలను బ్లడ్‌బ్యాంకుకు పిలిపించుకొని రక్తం తీసుకుంటారు. గతేడాది సెప్టెంబర్‌లో జిల్లా ఆస్పత్రికి సంచార సేకరణ వాహనాన్ని కేటాయించారు. ప్రొద్దుటూరుతో పాటు కడప, రాజంపేట, జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల, పులివెందుల తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు రక్తాన్ని సేకరించారు. నాలుగు నెలల్లో సుమారు 1100 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా ఆస్పత్రిలో అన్ని గ్రూపుల రక్తం లభిస్తోందని చెప్పారు.



నెల వారి ప్రణాళిక

సంచార వాహనం ఏ తేదీన ఎక్కడికి వెళ్లాలో నెలవారి ప్రణాళికను ముందే తయారు చేస్తారు. బస్టాండులు, హోల్‌సేల్ బట్టల దుకాణాలు, మండి మార్చంట్‌లు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు, కళాశాలలు, రోజూ వందలాది మంది గుమికూడే ప్రభుత్వ కార్యాలయాలకు సంచార వాహనం వెళ్తుంటుంది. ఇవే కాకుండా నాయకులు, అభిమాన నటుల పుట్టిన రోజు సందర్భంగా కూడా 10–15 మంది రక్తదానం చేసే వారుంటే, తమకు సమాచారం ఇస్తే సంచార వాహనం పంపిస్తామని అధికారులు అంటున్నారు. సంచార వాహనంలో ఇద్దరు టెక్నీషియన్లు, డ్రైవర్ ఉంటారు. అవసరాన్ని బట్టి బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి కూడా వెళ్తుంటారు.

మంచి స్పందన లభిస్తోంది



సంచార రక్త సేకరణ వాహనానికి మంచి స్పందన లభిస్తోంది. రక్తదానం చేయడానికి చాలా మంది వస్తున్నారు. 10–20 మంది రక్తం ఇచ్చేవాళ్లుంటే వాహనాన్ని వాళ్ల ప్రాంతానికే పంపిస్తాం. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టం ఉండదు.
– లక్ష్మీప్రసాద్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, ప్రొద్దుటూరు.

స్వచ్ఛందంగానే చేస్తున్నా



సంచార రక్తసేకరణ వాహనం వచ్చిందనే విషయం తెలియడంతో ఇక్కడికి వచ్చి రక్తదానం చేస్తున్నాను. మా లాంటి దాతలకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుంది.
– రంగనాయకులు, వసంతపేట, ప్రొద్దుటూరు.

మా ప్రాంతానికి వచ్చింది



మేము ఉన్న చోటికే సంచార రక్త సేకరణ వాహనం వచ్చింది. వాహనంలో రక్తదానం చేయడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఇలానే వాహనం వస్తుంటే రక్తదానం చేసేవాళ్లు ముందుకు వస్తారు. – సికిందర్, అసారేషరీఫ్ వీధి, ప్రొద్దుటూరు

జాతీయజెండాకు అవమానం



చిట్వేలి: జన్మభూమిలో తెలుగుదేశం నాయకుల అత్యుత్సాహం పరాకాష్టానికి చేరింది. సి.కందులవారిపల్లెలో శనివారం నిర్వహించిన జన్మభూమి– మా ఊరు గ్రామసభ సందర్భంగా జాతీయ జెండాను రంగులతో తీర్చిదిద్దారు. అయితే జాతీయ జెండాలో మధ్యలో అశోక చక్రం ఉండాల్సిన భాగంలో.. తెలుగుదేశం పార్టీ చిహ్నాన్ని వేశారు. ఇలా జాతీయ జెండాకు అవమానం జరిగినా అధికారులు చూసీ చూడనట్లు ఉండటం గమనార్హం. తర్వాత పొరపాటును గుర్తించిన అధికారులు ఎంపీడీఓ మస్తావలి ఆధ్వర్యంలో.. తెలుగుదేశం పార్టీ గుర్తును తొలగించడం కొస మెరుపు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

తిప్పిరెడ్డిపల్లె(చాపాడు): తిప్పిరెడ్డిపల్లెలో శనివారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలి గ్రామానికి చెందిన పామిడి ఓబయ్యకు చెందిన ఇల్లు దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. రాత్రి 8.30 గంటల సమయంలో ఇంట్లోకి వెళ్లిన ఓబయ్య భోజనం చేసుకునేందుకు గ్యాస్ స్టవ్ వెలిగించేందుకు ప్రయత్నించగా ఉన్నట్టుండి స్టవ్ పేలింది. వెంటనే అప్రమత్తమైన ఆయన బయటికి రాగా ఇంట్లో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దీంతో ఇంట్లోని సామగ్రితో పాటు లక్ష రూపాయల నగదు, తులానికి పైగా ఉన్న ఉంగరం కాలిపోయాయి. ఫైర్ ఇంజిన్ వెంటనే వచ్చి మంటలను ఆర్పి వేసింది.

తండ్రికి హైకోర్టు జడ్జి నివాళి


తండ్రి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న హైకోర్టు జడ్జి నాగార్జునరెడ్డి

వీరబల్లి : తన తండ్రి శ్రీరాములురెడ్డికి హైకోర్టు జడ్జి సీవీ నాగార్జునరెడ్డి ఘన నివాళులర్పించారు. శ్రీరాములురెడ్డి మృతి చెంది ఏడాది అయిన సందర్భంగా స్వగ్రామమైన వీరబల్లి మండలంలోని గడికోట యడబల్లిలో ఉన్న స్వగృహంలో శనివారం శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాములురెడ్డి చిత్ర పటానికి కుటుంబ సభ్యులతోపాటు రాయచోటి, రాజంపేట, మదనపల్లె, కడప తదితర ప్రాంతాల నుంచి వచ్చిన జడ్జిలు, న్యాయవాదులు, స్నేహితులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీరాములురెడ్డి సమాధి వద్ద జడ్జి కొబ్బరికాయలు కొట్టి, పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్జి సోదరులు పవన్‌కుమార్‌రెడ్డి, ఎంపీ మిధున్‌రెడ్డి తల్లి స్వర్ణక్క, కుటుంబ సభ్యులు గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి, అంజలమ్మతోపాటు బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చిట్వేలి: దేవరాయపల్లెకు చెందిన కూని చిన్నమ్మ (56) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె తమ స్వగృహంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగు చూసింది. ఆస్తి తగాదాలే మృతికి కారణమని గ్రామంలో కొందరు చెబుతున్నారు. తమ చిన్నాన్న కూని శ్రీనివాసులు తన తల్లిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని చిన్నమ్మ కుమార్తె అరుణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఎస్‌ఐ డాక్టర్ నాయక్ శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రెండు, మూడు రోజుల క్రితమే చిన్నమ్మ మృతి చెందినట్లు పోలీసులు అభిప్రాయ పడుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు వివరించారు.

• జగడభూమి

జిల్లాలో జన్మభూమి– మా ఊరు కార్యక్రమం శనివారం జగడభూమిగా మారింది. ఎక్కడ చూసినా నిలదీతలు.. నిరసనల పర్వం కనిపించింది. రాయచోటిలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రసంగాన్ని టీడీపీ నాయకులు అడుగడుగునా అడ్డుకున్నారు. దీంతో ఆయన సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు.


ఎర్రగుంట్లలో మంత్రి ఆదినారాయణరెడ్డితో వాపోతున్న అక్కాయపల్లి సొసైటీ బాధితులు


వీరబల్లి మండలంలో మేడా మల్లికార్జునరెడ్డికి సమస్యలు ఏకరువు పెడుతున్న ప్రజలు


కడపలో టీడీపీ, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం


రాయచోటిలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రసంగిస్తుండగా.. మధ్యలో అడ్డు తగులుతూ మాట్లాడుతున్న టీడీపీ నేత రమేష్‌రెడ్డి


సుండుపల్లి మండలం గుండ్లపల్లిలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

సాక్షి
వైఎస్ఆర్ జిల్లా | ఆదివారం |
జనవరి | 7 | 2018

City Focus

కడప సినిమాలు



రవి :	హలో
ప్రతాప్ :	2 కంట్రీస్
రాజా (రహత్) :	ప్రాజెక్ట్
మురళి :	ఒక్కక్షణం
సుధ :	మరణశాసనం
తాహర్ :	సప్తగిరి ఎల్ఎల్‌బీ
అమీర్ :	అడ్వెంచర్
రమేష్ :	సారథి
అప్సర :	రాజుగారి గది-2
ఎస్ఆర్ (సాయిబాబా):	ఎంసీఏ

నగరంలో నేడు

నేడు జన్మభూమి జరిగే డివిజన్లు ఇవే

కడప కార్పొరేషన్: కడప నగరంలో ఈ నెల 7వ తేది 7, 17,26,36,46 డివిజన్లలో జన్మభూమి– మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 7వ డివిజన్‌లోని భారతీబార్ వీధి ప్రాథమిక పాఠశాలలో, 17వ డివిజన్‌లోని తెలుగుగంగా ఆఫీసు మైదానంలో, 26వ డివిజన్‌లో మాసాపేట రామక్రిష్ణ సమాజం ఎయిడెడ్ స్కూల్‌లో, 36వ డివిజన్‌లో ఇంటర్నేషనల్ కళ్యాణ మండపం సమీపంలో, 46వ డివిజన్లో డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీసు సమీపంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అవీ.. ఇవీ

నాట్యమయూరిగా నిహారిక

కడప కోటిరెడ్డిసర్కిల్: హైదరాబాదులోని శ్రీ లహరి క్లాసికల్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఈ నెల 2, 3 తేదీలలో నిర్వహించిన పోటీలలో కడప భాష్యం పాఠశాల 4వ తరగతి విద్యార్థి నిహారిక మొదటి స్థానంలో నిలిచిందని పాఠశాల జోనల్ ఇన్‌చార్జి రామకృష్ణ, ప్రిన్సిపల్ రాధాకృష్ణ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థినికి అభినందించారు. తమ విద్యార్థినికి నాట్యమయూరి బిరుదు రావడం సంతోషంగా ఉందన్నారు. డ్యాన్స్ మాస్టర్ జగదీష్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఆధునికతకు డిజైన్

గుడిసెలు పోయాయి.. మట్టి మిద్దెలు మాయమయ్యాయి.. ఇక పునాదుల నిర్మాణాల పునాదులు ఎప్పుడో కదిలిపోయాయి.. ఇప్పుడంతా పిల్లర్లు..శ్లాబులు.. షోలు..సోకులు. అవును భవంతుల నిర్మాణం ఒక ఎత్తయితే.. అందులో ఇంటీరియర్ మరో ఎత్తు. ఇంటి నిర్మాణాల్లో నూతన ఒరవడిపై సిటీ ఫోకస్. – కడప కార్పొరేషన్

వ్యక్తిగత గృహాలైనా, గ్రూప్ హౌసింగ్ అయినా, అపార్ట్‌మెంట్ కల్చర్ అయినా ఇళ్లు సరికొత్త కళాత్మకతను సంతరించుకుంటున్నాయి. ఫ్రంట్ ఎలివేషన్, ఇంటీరియల్ డిజైన్లకు అధిక ప్రాధాన్యమిస్తూ అత్యంత సుందరంగా, అనేక అలంకరణలతో రూపుదిద్దుకుంటున్నాయి. ఒక్క గృహ నిర్మాణాలే కాకుండా షాపింగ్ కాంప్లెక్స్‌లు, వ్యాపార దుకాణాలు, కళ్యాణమండపాలు, కాన్ఫరెన్స్ హాళ్లు, అదే పద్ధతిన డిజైన్లు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రత్యేకించి సీలింగ్‌లు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఫలకాలు(జిప్సమ్)తో నిర్మిస్తున్నారు. సాధారణంగా సీలింగ్ నిర్మాణం, లైటింగ్, వాల్‌కేర్, రంగులు వేసేందుకు ఒక చదరపు అడుగుకు రూ.50 కనిష్ట ధర. సీలింగ్‌లో రకాలు...రంగులను బట్టి అడుగు నిర్మాణం ఖర్చు మరింత పెరుగుతుంది. సీలింగ్‌కు తగిన విధంగా లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. రంగు రంగుల సీలింగ్‌లకు వినూత్న కాంతులు వెదజల్లే విద్యుత్ లైట్లు అదనపు ఆకర్షణను తీసుకొస్తున్నాయి.

వంద గజాల స్థలం ఉందంటే మేస్త్రిని పిలిచి ఏదో ఒక హాలు, బెడ్ రూమ్, వసారా, బాత్‌రూములు కట్టించుకొనే పద్ధతి పోయింది. ఇంట్లో కూర్చొని చారు, మజ్జిగ, అన్నం సంతృప్తిగా తిన్నా ఇల్లు మాత్రం ఇంద్రభవనంలా కనపడాలని ఆరాటం అందరిలో కనిపిస్తోంది. అందుకే ఇళ్ల నిర్మాణాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి.

వుడ్ వర్క్‌తో వండర్స్.. బ్రాండెడ్ వుడ్ వర్క్‌తో ఇళ్లను అద్భుతంగా తీర్చిదిద్దుకొనే వారి సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. ఈ వుడ్ వర్క్‌లో బ్రాండెడ్ గ్రీన్ ప్లై, సెంచరీ ప్లై, మయూరా ప్లైవుడ్ వాడుతారు. వీటి ధరను బట్టి 5 ఏళ్ల నుంచి 20 ఏళ్ల వరకూ వారెంటీ కూడా ఉంటుంది. కిచెన్లు, వార్డ్‌రోబ్స్, చిమ్నీలు, హాబ్‌లు, టీవీ షోకేస్‌లు, క్లాక్ పాయింట్స్, వాల్ ప్యానెలింగ్, వుడెన్ ఫ్లోరింగ్ ద్వారా ఇళ్లకు అధునిక హంగులు తీసుకువస్తున్నారు. వుడ్‌వర్క్‌కు ఒక చదరపు అడుగుకు రూ.350 నుంచి అధికంగా రూ.2000ల వరకూ తీసుకుంటున్నారు. ఒక చిన్నసైజు ఇల్లు అంటే రెండు బెడ్‌రూమ్‌లు, ఒక హాలు, ఒక కిచెన్ ఉన్న ఇంటికి అతితక్కువ మొత్తం రూ.2లక్షలతో వుడ్‌వర్క్, సీలింగ్ చేయించుకోవచ్చని మేస్త్రీలు చెబుతున్నారు.

ఏపీ సీలింగ్‌కు యూపీ ఫినిషింగ్

యూపీలోని లక్నో, కాన్పూర్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న కార్మికులు కడపతో పాటు జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో సీలింగ్ పనులు చేస్తున్నారు. ప్రముఖ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసే కార్మికుల్లో 80 శాతం యూపీ వాసులే. యూపీ కార్మికులు మెరుగైన పనితీరు చూపిస్తారు, వీరి రోజువారీ వేతనం తక్కువ కావడంతో కాంట్రాక్టర్లు వీరిపైనే ఆధారపడుతున్నారు. మొత్తం మీద రాజస్థాన్ నుంచి వచ్చే సీలింగ్ మెటీరియల్ యూపీ కార్మికుల చేతుల్లో ఆకృతులు దిద్దుకొని తెలుగు లోగిళ్లకు కొత్త అందాలను అద్దుతున్నాయన్నమాట.




అన్ని ఇళ్లకు ఇంటీరియర్ డిజైన్లు

ఇప్పుడు నిర్మిస్తున్న డాబాలు, మేడలు, అపార్ట్‌మెంట్లలోని ప్లాట్లకు దాదాపుగా ఇంటీరియర్ డిజైనింగ్ చేయిస్తున్నారు. ఆరేళ్లుగా నేను ఈ వృత్తిలో ఉన్నాను. 450 ఇళ్లకు వుడ్‌వర్క్, సీలింగ్ చేశాం. అప్పటి కన్నా ఇప్పుడు నిర్మాణ ఆకృతుల్లో చాలా మార్పులు వచ్చాయి.
- శ్రీకాంత్ కుప్పచ్చి, ప్రొప్రైటర్, మయా ఇంటీరియర్స్, కడప



ఇక్కడ సంపాదన ఎక్కువ

మాలాంటి వారికి ఇక్కడ బాగా పని దొరుకుతుంది. మా ప్రాంతంలో ఉన్నప్పుడు తక్కువ సంపాదన ఉండేది. ఇక్కడ ఇంచుమించు ప్రతి ఇంటికీ ఇంటీరియర్ డిజైన్ చేయించుకుంటున్నారు. మాకు పనిని బట్టి రోజుకు రూ.600 నుంచి రూ.1000 వరకూ వస్తోంది.
- హరికుమార్, మేస్త్రీ కార్పెంటర్









బిజినెస్ అవార్డ్స్ పోస్టర్లు విడుదల

కడప కార్పొరేషన్: జిల్లా చరిత్రలో తొలిసారిగా బిజినెస్ అవార్డ్స్ ఇవ్వ డం అభినందనీ యమని జిల్లా ఛాంబర్ ఆఫ్ కా మర్స్ ప్రెసిడెంట్ రామ్మూర్తి అన్నా రు. శనివారం వారి కార్యాలయంలో బిజినెస్ అవార్డ్స్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ బిజినెస్ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమం పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారులకు, కొత్తగా ఈ రంగంలోకి ప్రవేశించాలనుకొనేవారికి చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. బిజినెస్ అవార్డ్స్ నిర్వాహకులు ఎస్. అన్వర్‌బాషా మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలను, వ్యాపారులను ప్రోత్సహించాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని వ్యాపారులంతా ఏపీ యాడ్స్. కామ్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆన్‌లైన్ ద్వారా నామినేషన్లు సమర్పించాలని కోరారు. వివరాలకు 9160900742 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. మైనార్టీ నేతలు అష్రఫ్ అలీఖాన్, హబీబుల్లా ఖాన్ పాల్గొన్నారు.

What is balanced chemical equation?



A.V. Sudhakar
Subject Expert,
DNR ZP Boys High School,
Podalakur, Nellore

CHEMICAL REACTIONS AND EQUATIONS

Study Plan: Chemical Reactions and Equations is one of the most important chapter in tenth class. There is a chance of asking one '4' marks question, one '2' marks question and some bits from this chapter in the public exam. Student need to develop complete understanding important topics in this chapter.

Important topics in this chapter:

Types of equation - Balanced chemical equation. Types of chemical reactions - Examples, Oxidation - Reduction - Redox reactions, corrosion, Rancidity prevention of corrosion and Rancidity, Electrolysis.

Key Points

1. **Reactants:** The substances which undergo chemical change in the reaction are called reactants.
2. **Products:** The new substances formed in a chemical reaction are called products.
3. **Chemical Equation:** Describing a chemical reaction using least possible words or symbols is called a chemical equation.
4. **Balanced reaction:** A chemical equation in which the number of atoms of different elements on the reactants side are same as these on product side is called balanced reaction.
5. **Exothermic reaction:** Reaction in which heat energy is liberated by the reactants is called exothermic reactions.
6. **Endothermic reaction:** Reaction in which heat energy is absorbed by the reactions is called endothermic reaction.
7. **Chemical Combination:** Those reactions in which two or more substances combine to form a single substances are called combination reaction.
8. **Chemical Decomposition:** Those reactions in which a compound splits up into two or more simple substances are known as decomposition reactions.
9. **Chemical displacement:** Those reactions in which one element takes the place of another element in a compound are known as displacement reaction.
10. **Chemical double displacement:** Those reactions in which two compounds react by an exchange of ions to form two new compounds are called double displacement reaction.
11. **Oxidation:** The reaction in which the addition of Oxygen to a substance(or) removal of hydrogen is called oxidation.
12. **Reduction:** The reaction in which addition of hydrogen (or) removal of oxygen is called reduction.
13. **Corrosion:** If metals are exposed to moisture acids etc they tarnish due to the formation of respective metal oxide on their surface. This process is called corrosion.
14. **Rancidity:** Oxidizing food materials and losing their smell and taste is called rancidity.
15. **Antioxidants:** The substances which prevent oxidation of food is called Antioxidants

IMPORTANT QUESTIONS

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

a) $\underset{(aq)}{\text{Calcium hydroxide}} + \underset{(aq)}{\text{Nitric acid}} \rightarrow \underset{(\ell)}{\text{Water}} + \underset{(aq)}{\text{Calcium nitrate}}$

A. $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$

Double displacement reaction.

b) $\underset{(s)}{\text{Magnesium}} + \underset{(g)}{\text{Iodine}} \rightarrow \underset{(s)}{\text{Magnesium Iodide}}$

A. $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$

Chemical combination Reaction.

c) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

A. $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)}\uparrow$

Chemical displacement Reaction

d) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

$Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$

Chemical displacement Reaction

3. What do you mean by corrosion? How can you pervert it ?

A. **Corrosion:** When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.

ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.

10th Class Special
Physical Science (EM)

4. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

5. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:

1. $2AgBr \xrightarrow{\text{Sunlight}} 2Ag_{(s)} + Br_{2(g)}$
2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{\text{Sunlight}} 2HCl$
3. $6CO_2 + 6H_2O \xrightarrow{\text{Sunlight}} C_6H_{12}O_6 + 6O_2$

6. Give two examples for oxidation - reduction reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$ Here manganese is reduced. Hydrogen is Oxidize.

2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced Aluminum is Oxidize.

7. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

8. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.

Ex: Brass, Bronze and Steal.

9. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction

Ex. Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphte and sodiumchloride.

$$Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4 \downarrow + 2NaCl$$


(Precipitate)

10. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

11. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Electrolysis of water

Bits

1. The decomposition of vegetables into compost in an example of ______ reaction *(Oxidation (or) Fermentation)*
2. The chemical reactions in which energy is absorbed to form a new compound is called _____ *(Endothermic reaction)*
3. The reaction $2N_2O \rightarrow 2N_2 + O_2$ is an example for______reaction. *(Decomposition)*
4. The reaction $Ca + 2H_2O \rightarrow Ca(OH)_2 + H_2$ is an example for ___reaction. *(displacement)*
5. Chemical formula for rust is _______ ($FeO_3.XH_2O$)
6. Flush bags of chips with ____ gas to prevent the chips from getting oxidized. (Nitrogen)
7. Match the following.
   1. Double displacement reaction
   2. Displacement reaction
   3. Decomposition reaction
   4. Combination reaction
   5. Redox reaction

   a) $CaCO_3 \xrightarrow{\text{heat}} Cao + CO_2$
   b) $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
   c) $NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$
   d) $2PbO + C \rightarrow 2Pb + CO_2$
   e) $H_2 + I_2 \rightarrow 2HI$

A: 1-c; 2-b; 3-a; 4-e; 5-d

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Special Awareness

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా, చెప్పవా


రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?


విలియం గ్రే వాల్టర్


రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

DWARAKA | ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

ఖోఖో జట్టు ఎంపిక



ఎంపికైన వైవీయూ క్రీడాకారులతో క్రీడాబోర్డు కార్యదర్శి

కడప స్పోర్ట్స్ : యోగివేమన విశ్వవిద్యాలయంలోని క్రీడామైదానంలో శనివారం ఖోఖో ఎంపికలు జరిగాయి.వివిధ కళాశాలల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైవీయూ క్రీడాబోర్డు కార్యదర్శి డా. కె. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు జనవరి 17 నుంచి 20వ తేదీ వరకు మైసూర్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయ ఖోఖో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం వైవీయూ జట్టును ప్రకటించారు. కార్యక్రమంలో డా.నరసింహయాదవ్, కాశీవిశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా దర్గా ప్రతిష్ట పెంచుదాం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, దర్గా పీఠాధిపతి

కడప కల్చరల్ : దేశ వ్యాప్తంగా కడపపెద్దదర్గాకు విశిష్టమైన ఖ్యాతి ఉందని, దాన్ని మరింతగా పెంచేందుకు ఉరుసు ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. శనివారం కడప అమీన్‌పీర్ దర్గాలో ఈనెల 30 నుంచి జరగనున్న పెద్దదర్గా ఉరుసు ఉత్సవాల పోస్టర్ విడుదల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాల్లో జిల్లా అధికారుల నుంచి ఏయే అంశాల్లో ఎలాంటి సహకారం కావాలో నిర్వాహకులు మినిట్స్‌ను రూపొందించి తమకు అందజేయాలన్నారు ప్రభుత్వ యంత్రాంగం సహకారం అందజేస్తుందన్నారు. జేసీ–2 శివారెడ్డి మాట్లాడుతూ తాను మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఉన్న సమయంలో ఉరుసు ఉత్సవాల్లో సేవలు అందించే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం పీఠాధిపతితో కలిసి కలెక్టర్ ఉరుసు ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. దర్గా కమిటీ కార్యదర్శి నయీమ్,దర్గా ప్రతినిధులు అమీర్, షరీఫ్ మున్నా, ఖాదర్ బాష, జిల్లామైనార్టీ సంక్షేమాధికారి ఖాదర్‌బాష, జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్డీఓ, తహసీల్దార్, అగ్నిమాపకశాఖ అధికారులు, నజీర్ అహ్మద్, అమీర్‌బాబు, సుభాన్‌బాష, హరిప్రసాద్ పాల్గొన్నారు.

కసిగా.. లక్ష్యసాధన దిశగా..

ఆర్మీ ర్యాలీకి 3460 మంది హాజరు

కడప కల్చరల్ :

కడప నగరంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నాల్గవరోజు శనివారం కూడా కొనసాగింది. గుంటూరుకు చెందిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, స్థానిక స్టెప్ శాఖల సమన్వయంతో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నారు. స్థానిక అధికారుల జోక్యం, ప్రమేయం ఏమాత్రం లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గుంటూరు, అనంతపురం జిల్లాల నుంచి సోల్జర్ టెక్నికల్ కేటగిరి ఉద్యోగం కోసం మొత్తం 5214 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అందులో 3460 మంది మాత్రమే హాజరయ్యారు. ఎప్పటిలాగే తెల్లవారక ముందు నుంచే ఎంపికల ప్రక్రియను చేపట్టారు. తొలుత శారీరక దారుఢ్యాన్ని పరిశీలించేందుకు లాంగ్‌రన్, లాంగ్‌జంప్, శారీరక కొలతలు, పులప్స్, జిగ్‌జాక్ నడక లాంటి పలు అంశాల్లో అభ్యర్థుల పాటవాన్ని పరిశీలించారు. అనంతరం వారి సర్టిఫికెట్లను పరిశీలించారు. స్టెప్ సీఈఓ టి.మమత,జిల్లా సైనిక సంక్షేమాధికారి రామచంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్టెప్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం సోల్జర్ టెక్నికల్ ఉద్యోగాల కోసం చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఎంపికలు నిర్వహించనున్నారు.



పులప్స్ చేస్తున్న అభ్యర్థులు

వైవీయూలో యువతోత్సాహం





ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన యువజనోత్సవం ఉత్సాహంగా సాగింది. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైవీయూ అనుబంధ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. రంగోళి పోటీలు, దేశభక్తిగీతాలాపన, క్విజ్, చర్చాకార్యక్రమం, శాస్త్రీయనృత్యం, బృందగానం, నృత్యం, ఏకపాత్రాభినయం, వాయిద్యం, వ్యాసరచన, అనుకరణ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందబర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ గతం కన్నా వర్తమానం విలువైందన్నారు. ఇప్పుడు విజయం సాధించడానికి అవసరమైన విధంగా సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య కె. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె. చంద్రయ్య మాట్లాడుతూ ఇటువంటి వేదికల ద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యాలు



మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి

ప్రపంచానికి తెలుస్తాయన్నారు. వైవీయూ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైవీయూ పరిధిలో 89 యూనిట్లతో జిల్లా వ్యాప్తంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు చక్కటి సేవలందిస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయ స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎన్. ఈశ్వరరెడ్డి, డా. జి. విజయ భారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న దేవకుమార్

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని జేఎన్‌టీయూ ఎన్‌ఎస్‌ఎస్ ప్రధానాధికారి డాక్టర్ ఎంఎల్‌ఎస్ దేవకుమార్ అన్నారు. స్థానిక వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ యువజనోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వక్తృత్వ, వ్యాసరచన, నృత్య ప్రదర్శన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారు యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి.హుసేన్‌రెడ్డి, డైరెక్టర్ పీఆర్ బాబాజీ, ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు నవీన్‌కుమార్ రాజు, బాలాంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధే మా అజెండా

జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ చైర్మన్, కన్వీనర్ వెల్లడి

కడప స్పోర్ట్స్: క్రీడల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని..క్రీడాకారులకు సహకారం అందించి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే మా అజెండా అని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ తోటకృష్ణ, కన్వీనర్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇక్కడి కో–ఆపరేటివ్‌కాలనీలోని ఎన్‌ఆర్‌ఐ ట్రస్టు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఒలింపిక్ సంఘానికి సంబంధించిన అంశంపై అందరిలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత ఒలింపిక్ సంఘం, రాష్ట్ర ప్రభుత్వం, శాప్



సంఘీభావం ప్రకటిస్తున్న జిల్లా ఒలంపిక్ సంఘం అడ్‌హక్ కమిటీ ప్రతినిధులు

అధికారులు సైతం మా ప్యానల్ (గల్లా జయదేవ్, ఆర్‌కే పురుషోత్తం ప్యానల్) కు గుర్తింపు నిచ్చాయన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రతినిధులతో ఎన్నుకోబడిన మా సంఘం కాలపరిమితి వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు ఉందన్నారు. అప్పటి వరకు ఏ సంఘం ఒలంపిక్ సంఘం మాది అని చెప్పే అర్హత లేదని.. ఆలా కాకుండా క్రీడాసంఘాలను గందరగోళానికి గురిచేసేలా ప్రకటనలు ఇవ్వడం తగదన్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ఎన్నో క్రీడా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అడ్‌హక్ కమిటీ సభ్యులు సునీల్‌కుమార్, నాయబ్‌రసూల్, ఫీల్డ్ ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి. ఉదయ్‌కుమార్ రాజు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోవిందు నాగరాజు, కోశాధికారి టి. జనార్ధన్, తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి విజయభాస్కర్‌రెడ్డి, ప్రసాద్, ప్రతాప్ పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..


తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం


టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..




చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.


ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం


కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం


సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

• ఏమైంది తల్లీ


చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆతృత


శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని


చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..


భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు


ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.